ప్రజాశక్తి
ఆదివారం 6 అక్టోబర్ 2024 8 పేజీలు



గుంటూరు



పల్నాడు

చలికాలంలో చెమటలు

తారెత్తిస్తున్న ఎండలు - తగ్గని వేడిగాలులు - వేకువజాము వరకు చల్లగాలులు కరువు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

వేసవిని తలదన్నేలా ఎండలు తారెత్తిస్తున్నాయి. శీతాకాలం సమీపిస్తున్నా ఎండకాలం మాదిరిగానే అధిక ఉష్ణోగ్రతలు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. భారీ వర్షం కురిస్తే తప్ప చల్లదనం ఉండటం లేదు. కుండపోతగా వర్షం కురిస్తేనే రెండు రోజుల పాటు కొంత మేరకు ఉపశమనం కలుగుతోంది.

ఉదయం 10 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు వేడి తీవ్రత కొనసాగుతోంది. వేకువ జామున 2 గంటలు దాటితేనే చల్లటి గాలులు వస్తున్నాయి. గత వారం రోజులుగా ఉదయం 4 గంటల నుంచి ఆరు గంటల మధ్య మంచు ప్రారంభం అవుతుంది. అయినా పగటి సమయంలో ఎండ తీవ్రత ప్రజలను అల్లాడిస్తోంది. దీంతో ఇప్పటికి శీతల పానియాలు, ఐస్‌క్రీమ్ పార్లర్లు, పండ్ల రసాల దుకాణాలు కిటకిటలాడుతున్నాయి. విద్యుత్ వినియోగం తగ్గడం లేదు. ఏసీల వాడకమూ కొనసాగుతోంది. 30 నిమిషాల పాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడితే ప్రజలు అల్లాడిపోతున్నారు. గరిష్ట ఉష్ణోగ్రత 37 నుంచి 38 డిగ్రీలు నమోదవుతోంది. రాత్రి వేళకూడా 24 డిగ్రీల ఉష్ణోగ్రత కొనసాగుతోంది.



ప్రస్తుతం వర్షాలు తగ్గుముఖం పట్టాయి. నైరుతీ రుతు పవనాలు నిష్క్రమించాయి. మామూలుగా అయితే దసరా పండగ ప్రారంభమయ్యే సరికి చలి వాతావరణం ఏర్పడాలి. పగటి ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గాల్సి ఉంది. కానీ ఈ ఏడాది పగటి ఉష్ణోగ్రతలు 38 డిగ్రీల వరకు కొనసాగుతున్నాయి. మధ్యాహ్న సమయంలో అధిక ఉష్ణోగ్రతల వల్ల వీధుల్లో జనసంచారం తగ్గి రోడ్లన్నీ

▶ 2లో

విద్యార్థినిని బెదిరించి లైంగిక దాడి

- కానిస్టేబుల్‌ని అంటూ దుండగుడి ఘాతుకం
- బాధితురాలి ఫిర్యాదుతో ఆలస్యంగా వెలుగులోకి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

తాను పోలీసు కానిస్టేబుల్‌ని అని ఓ విద్యార్థినిని బెదిరించి లైంగిక దాడికి పాల్పడిన దారుణం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం... స్థానిక పుల్లడిగుంట రోడ్డులోని ఒ కళాశాలలో విద్యార్థినికి ఇన్‌స్టాగ్రాంలో ఒక యువకుడితో పరిచయం ఏర్పడింది. ఇద్దరూ ప్రేమలో పడ్డారు. శుక్రవారం తెల్లవారుజూమున ఇద్దరూ కలిసి ఆర్‌టిసి బస్టాండ్‌కు వెళ్తుండగా మార్గం మధ్యలో దుండుగుడు వారిని ఆపి తాను కానిస్టేబుల్‌ని అని.. ఎక్కడికి వెళ్తున్నారని ప్రశ్నించాడు. పోలిస్ స్టేషన్‌కు నడవాలని హుకుం జారీ చేశాడు. విద్యార్థినిని దుండుగుడు తన వాహనంపై ఎక్కించుకుని వెళుతూ యువకుణ్ణి అతని వాహనం మీద రావాలన్నారు. దీంతో ఆ యువకుడు దుండుగుడి వాహనాన్ని అనుసరించాడు. ఈ క్రమంలో యువకుని వాహనంలో పెట్రోలు అయిపోయింది. ఈ విషయం గమనించిన దుండగుడు ఆమెను నెహ్రూనగర్‌లోని నీళ్ల ట్యాంకులకు సమీపంలో నిర్మానుష్య ప్రదేశానికి తీసుకువెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డాడు. దీనిపై బాధితురాలు పోలీసులకు శనివారం ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. బాధితురాలిని వైద్య పరీక్షల నిమిత్తం గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్)కు తరలించారు. నిందితుడి కోసం గాలిస్తున్నట్లు కొత్తపేట సిఐ వీరయ్య తెలిపారు.

సహకారం

- సొసైటీ ఉద్యోగులపై రాజకీయ వేధింపులు
- జీతాలివ్వకుండా ఇబ్బందులు పెడుతున్న వైనం
- ఒకరు ఆత్మహత్య చేసుకున్నా మారని తీరు



ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వివిధ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులు, ఉద్యోగులపై రాజకీయ వేధింపులు సర్వసాధారణమయ్యాయి. గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (జిడిసిసిబి) సొసైటీ పరిధిలోనూ ఇవి కొనసాగుతున్నాయి. ఉద్యోగం మాన్పించి వారి స్థానంలో తమ అనుయాయులను నియమించాలనే నాయకులు పట్టుబడుతున్నారు. ఇందుకు అనుగుణంగా కొంతమందిని లక్ష్యంగా చేసుకుని వారికి జీతాలు రాకుండా అడ్డుకుంటున్నారు. పల్నాడు జిల్లాలో 60 సొసైటీలు ఉండగా దాదాపు సగానికిపైగా సొసైటీల్లో ఇదే తరహా వేధింపులు ఉన్నట్లు ఉద్యోగులు వాపోతున్నారు. ఒక సొసైటీలో ఉన్న ఉద్యోగుల్లో కొంతమందికి జీతం వస్తుండగా మరికొంత మందికి రావడం లేదు. వీటిని చెల్లించాల్సిన ప్రత్యేకాధికారులు, మేనేజర్లు బహుముఖ రూపాల్లో ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. పైగా జీతాలు కావాలంటే ఎమ్మెల్యేల వద్దకెళ్లి సిఫార్సు లెటర్లు తెచ్చుకోవాలని, అదికూడా ఇకమీదట జీతం కోసమేనని, గతంలో రాని జీతాలతో తమకు సంబంధం లేదని ప్రత్యేకాధికారులు ఖరాఖండిగా చెబుతున్నట్లు ఉద్యోగులు వాపోతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇలాంటి

▶ 2లో

ఉత్సాహంగా యుటిఎఫ్ క్రీడోత్సవాలు

-8లో



సమావేశంలో మాట్లాడుతున్న వామపక్ష పార్టీల నాయకులు

రేపు పాలస్తీనా సంఘీభావ దినం

ప్రజాశక్తి-గుంటూరు

పాలస్తీనాపై ఇజ్రాయిల్ పాశవికదాడులకు వ్యతిరేకంగా వామపక్షాల ఆధ్వర్యంలో సోమవారం పాలస్తీనా సంఘీభావ దినం జిల్లాలో విస్తృతంగా జరపాలని సిపిఎం, సిపిఐ, సిపిఐ (ఎంఎల్), సిపిఐ (ఎంఎల్) లిబరేషన్, న్యూడెమొక్రసీ, ప్రజాపోరు తదితర పార్టీలు పిలుపునిచ్చాయి. శనివారం బ్రాడీపేటలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో ఆయా పార్టీల నాయకులు విలేకర్లతో మాట్లాడారు. గాజా నగరంపై ఇజ్రాయిల్ దాడి ప్రారంభించి అక్టోబర్ 7 నాటికి ఏడాది పూర్తవుతుందన్నారు. ఈ దాడిలో సుమారు 85 వేల మందికిపైగా మరణించారని ప్రముఖ మెడికల్ జర్నల్ లాన్సెట్ అంచనా వేసినా అధికార లెక్కలు మాత్రం 45 వేల మంది లెబనాన్ పౌరులు మరణించినట్లు ప్రకటించిందన్నారు. ఇజ్రాయిల్ భీకర కాల్పుల్లో పిల్లలు, మహిళలు, వృద్ధులు ఎక్కువ మంది మరణించారని, పాఠశాలల్లో, వైద్యశాలలు, జనాభా రద్దీగా వుండే అనేక ప్రాంతాలు లక్ష్యంగా దాడులు కొనసాగిస్తున్నాయని అన్నారు. కాల్పులు విరమించాలని, దాడులు ఆపాలని అంతర్జాతీయ న్యాయస్థానం తీర్మానం చేసినా అమెరికా మద్దతుతో కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇజ్రాయిల్ పక్కన పెట్టి దాడులు కొనసాగిస్తోందని విమర్శించారు. లెబనాన్ జాతిని అంతం చేయడమే లక్ష్యంగా యుద్ధం కొనసాగుతోందన్నారు. ఇజ్రాయిల్ యుద్ధోన్మాదానికి ప్రపంచ వ్యాప్తంగా వ్యతిరేకత వ్యక్తమవుతున్నా లెక్కచేయడం లేదని, ఇది మూడవ ప్రపంచ యుద్ధానికి దారితీసే ప్రమాదం ఉందని ఆందోళన వెలిబుచ్చారు. ఈ చర్యలకు నిరసనగా అన్ని మండల, పట్టణ కేంద్రాల్లో నిరసనలు తెలపాలని కోరారు. సమావేశంలో సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు పాశం రామారావు, జంగాల అజయ్‌కుమార్, సిపిఐ (ఎంఎల్) నాయకులు యు.నాగేశ్వరరావు, సిపిఐ (ఎంఎల్) న్యూడెమొక్రసీ నాయకులు వి.నరసింహారావు, ప్రజా పోరు నాయకులు కోటేశ్వరరావు, సిపిఎం జిల్లా నాయకులు ఇ.అప్పారావు, సిపిఐ నాయకులు అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

కాల్వ శ్రీధర్‌కు సంతాపం

ఎంసిపిఐ (యు) నగర కార్యదర్శి కాల్వ శ్రీధర్ మృతికి సంతాపంగా వామపక్ష పార్టీల నాయకులు కొద్దిసేపు మౌనం పాటించారు. అత్యంత పేదరికాన్ని అనుభవిస్తూ, కమ్యూనిస్టు సిద్ధాంతంపై నిబద్ధతతో శ్రీధర్ పని చేశారని గుర్తు చేసుకున్నారు. అన్ని వామపక్షాల నాయకులతో సత్సంబంధాలు కలిగి ఉండేవారని, అరోగ్యం బాగోలేకపోయినా రైతు, కార్మిక, ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్నారని తెలిపారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

IN THE COURT OF THE HONOURABLE PRINCIPAL DISTRICT OF SESSIONS JUDGE; GUNTUR
IA No:5/2023; IA No:6/2023
in A.S No:120/2019

బిట్వీన్:
మద్రి దామోదరరావు S/o జానకి రమణారావు, హిందు R/o పొనుగుపాడు గ్రామం, ఫిరంగిపురం మండలం, గుంటూరు జిల్లా. ....పిటిషనర్/అప్పిలెంట్

1) మద్రి దామోదరరావు S/o జానకి రమణారావు, హిందు R/o పొనుగుపాడు గ్రామం, ఫిరంగిపురం మండలం, గుంటూరు జిల్లా.
2) మద్రి రూప D/o జానకి రమణారావు, ఉద్యోగి, మాచర్ల పట్టణం.
3) మద్రి కృష్ణ మాధురి D/o జానకి రమణారావు, హిందు R/o పొనుగుపాడు గ్రామం, ఫిరంగిపురం మండలం, గుంటూరు జిల్లా.
4) పచ్చా వెంకటేశ్వర్లు S/o చిన రామయ్య, R/o పొనుగుపాడు గ్రామం, ఫిరంగిపురం మండలం, గుంటూరు జిల్లా.
5) సకిల శివన్నారాయణ S/o హనుమయ్య R/o ప్రకాష్ నగర్, నరసరావుపేట పట్టణం.
6) కోయ శివరామకృష్ణయ్య S/o నాగేశ్వరరావు, R/o పొనుగుపాడు గ్రామం, ఫిరంగిపురం మండలం, గుంటూరు జిల్లా.
7) కోయ పద్మ (age 38) w/o శివరామకృష్ణయ్య, గృహిణి, R/o పొనుగుపాడు గ్రామం, ఫిరంగిపురం మండలం, గుంటూరు జిల్లా.
8) పచ్చా విమల (age 43) w/o వెంకటేశ్వర్లు, గృహిణి, R/o పొనుగుపాడు గ్రామం, ఫిరంగిపురం మండలం, గుంటూరు జిల్లా.
9) కోయ పద్మ (age 38) w/o శివరామకృష్ణయ్య, గృహిణి, R/o పొనుగుపాడు గ్రామం, ఫిరంగిపురం మండలం, గుంటూరు జిల్లా.
10) కోయ నరేంద్ర (age 40) S/o శివరామకృష్ణయ్య, R/o పొనుగుపాడు గ్రామం, ఫిరంగిపురం మండలం, గుంటూరు జిల్లా.
11) కోయా భార్గవ (age 40) S/o శివరామకృష్ణయ్య, R/o పొనుగుపాడు గ్రామం, ఫిరంగిపురం మండలం, గుంటూరు జిల్లా.
......రెస్పాండెంట్స్

పై నెం.అప్పీలులో 6 వ రెస్పాండెంట్ చనిపోయినందున అతని వారసులైన 7 నుండి 11 రెస్పాండెంట్లకు వారసు పిటిషన్ ను దాఖలు లో జరిగిన ఆలస్యమును మన్నించుటుకున్నా మరియు వారసులుగా అప్పీలులో చేర్చుటుకున్నా పై నెం. లోని అప్పిలెంటు/పిటిషనర్ గా 5 మరియు 6 నెం.న పిటిషన్లు దాఖలు చేసి నోటీసులను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం ది.18-10-2024వ తేదీన ఉదయం 10:30 ని.లకు పైన పేర్కొనబడిన 7 నుండి 11 రెస్పాండెంట్లు శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా కానీ న్యాయవాది ద్వారా కానీ హాజరై మీ యొక్క ఆక్షేపణలు ఏమైనా ఉన్నచో తెలుపగలరు. లేని యెడల మీ పరోక్షముందు తీర్మానం చేయబడును.

వాయిదా 18-10-2024

పి.హరనాథ్ బాబు,
ఎం.దుర్గాప్రసాద్,
బి.సలీం తరపు న్యాయవాదులు,
నరసరావుపేట, పల్నాడు జిల్లా.

NOTICE
IN THE COURT OF IV ADDL.CIVIL JUDGE(SENIOR DIVISION)::GUNTUR
I.A.No.456/2022 in I.A.No.498/2018
in O.S.No:726/ 2015

Between:
Lakshmisetty Nageswaramma & Another ... Petitioners/Plaintiffs
And
Vulavala Sivaiah & Others ... Respondents/Defendents

To,
R-3/D-3: Sanku Padma,
W/o. Nageswara Rao,
R-4/D-4: Gattupalli Garatamma,
W/o. Ramaiah,
R-3 & 4 are R/o. 5th Lane, Balaji Nagar,Old Guntur, Guntur.

పై నెంబరు పిటీషన్ లో 3 & 4వ రెస్పాండెంట్స్/ప్రతివాదులు అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది: 21-10-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ.గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోనవలెను. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున విచారించి తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:21-10-2024

వింత రవి సంజీవరెడ్డి,
పిటీషనర్లు/వాదులు తరపు అడ్వకేట్,
గుంటూరు.

చలికాలంలో చెమటలు

(మొదటి పేజీ తరువాయి)

నిర్మానుష్యంగా మారుతున్నాయి. ప్రధానంగా పల్నాడు ప్రాంతంలో అధిక ఉష్ణోగ్రత, వేడిగాలులు ఎక్కువగా ఉంటున్నాయి. మాచర్ల, పిడుగు రాళ్ల, సత్తెనపల్లి, నరసరావుపేట, చిలకలూ రిపేట, రెంటచింతల, వినుకొం డలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటోంది. గుంటూరు జిల్లాలోని గుంటూరు సిటీతో పాటు తెనాలి, పొన్నూరు, మంగళగిరి, తాడికొండ, మేడి కొండూరు తదితర ప్రాంతాల్లో 36 డిగ్రీల ఉష్ణోగ్రత కొనసా గుతోంది. డెల్టా ప్రాంతంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పొలాల్లో దాదాపు 10 రోజులపాటు నీరు నిల్వ ఉండటం వల్ల వాతావరణం చల్లబడుతుందని భావించినా పరిస్థితి అందుకు భిన్నంగా ఉంటోంది. ఎండ తీవ్రత, వేడిగాలులు అధికంగానే ఉన్నాయని కొల్లిపర, దుగ్గిరాల, పొన్నూరు, పెదనందిపాడు, మంగళగిరి, తాడేపల్లి పరిసర ప్రాంతాల వాసులు చెబుతున్నారు.

గత నాలుగు నెలల కాలంలో 9 సార్లు అల్పపీడనాల ప్రభావంతో అతి భారీ వర్షాలు కురిసినా వేసవి తాపం తగ్గడం లేదు. వర్షం కురిస్తేనే చల్లదనం... లేదంటే ఉక్కపోత, చమటలు... వేడిగాలులు, గత 8 నెలలుగా నిరంతరాయంగా కొనసాగుతూనే ఉన్నాయి. ఆగస్టు 31న కురిసిన అధిక వర్షాలు, ఆ తరువాత వచ్చిన వరదలతో గుంటూరు, పల్నాడు ప్రజలు అతలాకుతలం కాగా ఇప్పుడు వర్షాలు కనుమరుగై తీవ్రమైన ఎండలతో ఉక్కపోతకు గురవుతున్నారు. ఏటా అక్టోబరులో 16 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం జరుగుతుండగా ఈ ఏడాది ప్రస్తుతం 16 నుంచి 18 మిలియన్ విద్యుత్ వినియోగం అనివార్యంగా మారింది.

సహ'కారం'

(మొదటి పేజీ తరువాయి)

వేధింపులు తాళలేక అన్నవరం సొసైటీ గుమస్తాగా పని చేస్తున్న రొంపిచర్ల మండలం నల్లగార్లపాడుకు చెందిన ఒరుగంటి శ్రీనివాసరెడ్డి ఆత్మహత్య చేసుకున్నారు. విధులకు హాజరు కావొద్దని ప్రత్యేకాధికారులు హెచ్చరించడం, జీతం ఇవ్వకపోవడం వల్ల శ్రీనివాసరెడ్డి ఆత్మహత్య చేసుకున్నారని అప్పట్లో తీవ్ర కలకలం రేగింది. వేధింపుల వ్యవహారంలో అధికార పార్టీకి చెందిన వారి ప్రమేయం ఉందని జిడిసిసిబి మేనేజర్, ఇతర అధికారులను మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తీవ్రంగా విమర్శించారు. మృతుని కుటుంబానికి న్యాయం చేయకుంటే రోడ్డెక్కి పోరాటం చేస్తామని హెచ్చరించడంతో ఉన్నతాధికారులు స్పందించి మృతుడు శ్రీనివాసరెడ్డి ఉద్యోగాన్ని అతని కుమారునికి ఇప్పించారు. అయినా అన్నవరం సొసైటీలో తీరు మారలేదని ఉద్యోగులు వాపోతున్నారు. ఇదే విషయంపై ఇటీవల అన్నవరం సొసైటీ కార్యాలయంలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో గ్రామ పెద్దలు ప్రత్యేకాధికారి, ఇతర అధికారుల ఆగ్రహం వ్యక్తంచేశారు. రాజకీయ కక్షలను తమపై రుద్దొద్దని, తమతోపాటు తమ కుటుంబాలనూ రోడ్డున పడేయొద్దని ఉద్యోగులంటున్నారు. వేధింపులు మానుకుని జీతాలు సకాలంలో చెల్లించాలని కోరుతున్నారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్లు అయిన అశ్వాపురం గ్రామం మరియు మండలం, ఖమ్మం జిల్లా వాస్తవ్యులు 1)సుంకరి సురేందర్, తండ్రి సుంకరి చంద్రప్రకాశ్ రావు మరియు 2) సుంకర సౌజన్య, భర్త సుంకరి సురేందర్, వలన సంజాయిషీ పొంది ఇందు మూలమగా యావన్మందికి తెలియజేయునదేమనగా...

దస్తావేజు నెం.2723/1939, 289/1940, 8089/1946 లు కలిగిన ఆస్తులకు సహజ హక్కుదారుడు అయిన సి.హెచ్.శేషగిరిరావు, ది.13-08-1960 న ఎటువంటి లిఖితపూర్వకమైన ఏర్పాట్లు చేయకుండానే మరణించి ఉన్నారు. ఆయన భార్య సి.హెచ్.పుల్లమ్మ మరియు ఏకైక కుమారుడు సి.హెచ్.రామచంద్రయ్య లు తదుపరి వారసులు. ఆయన భార్య సి.హెచ్.పుల్లమ్మ ది.28-11-1981న మరణించి ఉన్నారు. ఆయన కుమారుడైన సి.హెచ్.రామచంద్రయ్య కూడా ది.23-02-1965న మరణించి ఉన్నారు. సదరు సి.హెచ్.రామచంద్రయ్య భార్య అయిన రాఘవమ్మ కూడా ది.05-02-1994న మరణించినారు. సదరు సి.హెచ్.శేషగిరిరావు, సి.హెచ్.పుల్లమ్మ, సి.హెచ్.రామచంద్రయ్య మరియు రాఘవమ్మ వారల తరపున వారి ఆస్తి య.0.49 సెంట్లకు వారసురాలైన సి.హెచ్.శాంత కుమారి హక్కుదారురాలైనారు. బి.వీరయ్య అను వారు దస్తావేజు నెం.2072/1970 నందు గల య.0.25 సెంట్ల ఆస్తి కు అనుభవదారుడై, ఎట్టి వ్రాతపూర్వకమైన ఏర్పాట్లు చేయకుండానే మరణించినారు. తదుపరి ఆయన కుమారులు అయిన బి.సుబ్బారావు, బి.రామ మోహన రావులు ఆయన ఆస్తికి హక్కుదారులు అయినారు. సదరు సి.హెచ్.శేషగిరిరావు, సి.హెచ్.పుల్లయ్య, సి.హెచ్.రామచంద్రయ్య మరియు రాఘవమ్మ వారల తరపున వారసురాలైన సి.హెచ్.శాంత కుమారి మరియు బి.వీరయ్య తరపున వారసులు బి.సుబ్బారావు, బి.రామ మోహన రావులు ఏకస్తులై రిజిష్టరు విక్రయ దస్తావేజు ద్వారా య.0.19 సెంట్లు గల ఆస్తిని మెస్సర్స్ శ్రీ విజయ నాగ సీతా రామ ప్రెస్సింగ్ ఫ్యాక్టరీ, గుంటూరు వారికి విక్రయించిరి. సుంకరి సురేందర్, సుంకరి సౌజన్య మరియు ఉప్పు మహేష్, ఉప్పు శంకర రావు అను వారలు మెస్సర్స్ శ్రీ సాయి ఎంటర్ ప్రైజెస్ అను సంస్థను అన్-రిజిష్టర్డ్ పార్టనర్ షిప్ డీడ్ ను ది.10-10-2017న వ్రాసుకొని, రిజిస్ట్రార్ ఆఫ్ ఫరమ్స్ నందు నెం.482/2017 రు పొంది ఉన్నారు. సదరు మెస్సర్స్ శ్రీ విజయ నాగ సీతా రామ ప్రెస్సింగ్ ఫ్యాక్టరీ, గుంటూరు తరపున పార్టనర్లు 1)గజవెల్లి వెంకట అప్పారావు, అతని కుమారులు 2)గజవెల్లి పూర్ణచంద్ర రావు, 3)గజవెల్లి రమేష్ బాబు తరపున జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ ఏజెంటు అయిన గజవెల్లి వెంకట అప్పారావు ఏకస్తులై ది.05-06-2018న రిజిష్టరు విక్రయ దస్తావేజు నెం.5484/2018 రు గుంటూరు సబ్ రిజిస్ట్రారు ఆఫీసు నందు య.2.93.3 సెంట్లు లేక 14193 చ॥గ లేక 11867.14చ॥మీ, గల స్థలము, అందుగల ఆర్.సి.సి డాబా, ఏ.సి.సి. రేకుల గోడౌను, కార్మికుల క్వార్టర్లు, కార్యాలయపు గది గల ఆస్థిని మెస్సర్స్ శ్రీ సాయి ఎంటర్ ప్రైజెస్ తరపున మేనేజింగు పార్టనర్లు అయిన సుంకరి సురేందర్, సుంకరి సౌజన్య మరియు ఉప్పు మహేష్, ఉప్పు శంకర రావు కు విక్రయించడమైనది. సదరు సంస్థ నుండి ఉప్పు మహేష్, ఉప్పు శంకర రావు వారలు మెస్సర్స్ శ్రీ సాయి ఎంటర్ ప్రైజెస్ సంస్థ నుండి పార్ట్నర్స్ గా విరమించుకొని ది.12-10-2020 న ఎమెండెడ్ అన్-రిజిష్టర్డ్ పార్టనర్‌షిప్ డీడ్ ను వ్రాసుకొని రిజిస్ట్రార్ ఆఫ్ ఫరమ్స్, గుంటూరు నందు నెం.482/2017 రు రిజిష్టరు చేసి ఉన్నారు. దరిమిలా సుంకరి సురేందర్, సుంకరి సౌజన్య అను వారలు మాత్రమే సదరు మెస్సర్స్ శ్రీ సాయి ఎంటర్ ప్రైజెస్ తరపున మేనేజింగు పార్టనర్లుగా కొనసాగుచున్నారు. మెస్సర్స్ శ్రీ సాయి ఎంటర్ ప్రైజెస్ తరపున మేనేజింగు పార్టనర్లు అయిన సుంకరి సురేందర్, సుంకరి సౌజన్య లు పిడుగురాళ్ళ సబ్ రిజిస్ట్రారు కార్యాలయము నందు రిజిష్టరు మెమోరాండం ఆఫ్ డిపాజిట్ దస్తావేజు నెం. 3582/2022 ది.19-04-2002 ద్వారా ఈక్విటబుల్ మార్టిగేజ్ లోనును ఒరిజినల్ దస్తావేజుల నెం.5484/2018, 60669/1966, 6070/1996, 9610/2006 రులు మరియు వాటి యొక్క ఇతర అనుబంధ దస్తావేజులు సమర్పించి యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా, బృందావన్ గార్డెన్స్, గుంటూరు నందు లోనును పొందటము జరిగింది. ఇది, ఇంకనూ అమలులో ఉన్నది. సదరు బ్యాంకు నందు సమర్పించిన దస్తావేజుల ప్రకారము సదరు సి.హెచ్ శేషగిరిరావు, సి.హెచ్. పుల్లమ్మ, సి. హెచ్. రామచంద్రయ్య మరియు రాఘవమ్మ యొక్క మరణ ధృవీకరణ పత్రములు, సి.హెచ్ శేషగిరిరావు యొక్క కుటుంబ సభ్యుల పత్రము, బి. వీరయ్య యొక్క మరణ ధృవీకరణ పత్రము సమర్పించి ఉండలేదు. సదరు దస్తావేజు నెం.5484/2018 రు ను రిజిస్ట్రేషను చేయించుకొను సందర్భమునందు నా క్లయింటు తీసుకొని ఉండలేదు. ఇట్టి స్థితిలో నా క్లయింట్లు అయిన మెస్సర్స్ శ్రీ సాయి ఎంటర్ ప్రైజెస్ తరపున మేనేజింగు పార్టనర్లు అయిన సుంకరి సురేందర్, సుంకరి సౌజన్య లు యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా, UMFB బ్రాంచి, అరండల్ పేట, గుంటూరు నందు తమ ఋణ పరిమితిని పెంచుకొనుటకు సంప్రదించగా సి.హెచ్ శేషగిరిరావు, సి.హెచ్.పుల్లమ్మ, సి.హెచ్.రామచంద్రయ్య మరియు రాఘవమ్మ యొక్క మరణ ధృవీకరణ పత్రములు, సి.హెచ్ శేషగిరిరావు యొక్క కుటుంబ సభ్యుల పత్రము, బి. వీరయ్య యొక్క మరణ ధృవీకరణ పత్రములు లేక పోయినప్పటికిని పైన తెలిపిన సదరు మెస్సర్స్ శ్రీ విజయ నాగ సీతా రామ ప్రెస్సింగ్ ఫ్యాక్టరీ, గుంటూరు తరపున పార్టనర్లు 1) గజవెల్లి వెంకట అప్పారావు, అతని కుమారులు 2) గజవెల్లి పూర్ణచంద్ర రావు, 3) గజవెల్లి రమేష్ బాబు తరపున జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ ఏజంటు అయిన గజవెల్లి వెంకట అప్పారావు వారందరు ఏకస్థులై నా క్లయింట్లకు ది.05-06-2018 న విక్రయ ద.నెం.5484/2018 గా య.2.93 సెంట్లు 14193.3 చ.గ॥లు భూమిని రిజిష్టరు చేసియున్నారు. కావున, సదరు షెడ్యూలు ఆస్తి విక్రేతలుగాని మరియు వారి వారసులుగాని, భవిష్యత్తులో ఎటువంటి క్లెయిములు చేయరనియు, సదరు యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా, UMFB బ్రాంచి, అరండల్ పేట, గాని, ఏదైనా ఆర్థిక సంస్థల నుండి గాని ఋణములు పొందుటకు వారికి అభ్యంతరములు లేవనియు, తెలియపరచిరి. కనుక, షెడ్యూలు ఆస్తి యందు ఇంకా ఎవరికైనా ఏవిధమైన హక్కులు గానీ, క్లెయిములు గానీ ఉన్న యెడల ఈరోజు నుండి ఏడురోజులలోగా తగిన లిఖితపూర్వకమైన ఆధారములతో ఈదిగువ తెలిపిన చిరునామాకు గానీ, నా క్లయింటుకు గానీ, తెలియపరచవలయును. లేని యెడల షెడ్యూలు ఆస్థి నిర్వివాదపు ఆస్థియని యెంచి, నా క్లయింటు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిపై సదరు యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా, UMFB బ్రాంచి, అరండల్ పేట, గుంటూరు నుండి ఋణ పరిమితిని పెంచుకొని ఋణమును పొందగలరని తెలియపరచడమైనది. తదుపరి వచ్చు అభ్యంతరములు నాక్లయింట్లను గానీ, షెడ్యూలు ఆస్థిని గాని బద్ధులను చేయజాలవు.

షెడ్యూలు

గుంటూరు డి॥ గుంటూరు సబ్ డి॥ యిలాకా ఏటుకూరు గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన ఏటుకూరు గ్రామము తాలూకు డి.నెం.256/ఎ, 256/బి, 256/సి ర్లు సబ్ డివిజన్ దాఖలా ఏటుకూరు గ్రామము తాలూకు డి.నెం.256/ఎ3 రు, య.0.07 సెంట్లున్నూ, డి.నెం.256/బి3 రు అయినప్పటికి సబ్ డివిజన్ దాఖలా డి.నెం.256/బి3బి రు, య.0.42 సెంట్లున్నూ, డి.నెం.258/ఎ రు య.2.82 సెంట్లున్నూ, డి.నెం.258/సి రు, య.5.56 సెంట్లున్నూ, వెరసి నాలుగు నెంబర్లు భూమి మీద ఏక ఖండముగా వున్న విస్తీర్ణం మింజుమలె, మాకు (ఫరమ్) హక్కు కలిగి యీ రోజున మీకు, మేము (ఫరమ్) విక్రయించిన య.3.20 సెంట్లు భూమిలో యన్.హెచ్.5 రోడ్డు క్రింద విడిచిపెట్టిన య.0.26.3/6 సెంట్లు భూమి పోను మిగిలిన మాకు హక్కు కలిగి ఈ రోజు మీకు నేను విక్రయించిన య.2.93.3 సెంట్లు సరియగు చ.గ.14.193.3 స్థలమున్నూ, యిందులోని అసెస్మెంటు నెం.1428రు, డోరు నెం.8-229, 8/229.1 గల ఆర్.సి.సి. మేడ యిల్లు, ఎ.సి.సి. రేకుల గోడౌనులకు,

హద్దులు:
తూర్పు: మేదరమెట్ల శ్రీనివాసులు బాబు గారి ఆస్థి వెంబడి యీ ఆస్థి ప్రహరీ గోడ.
దక్షిణం: మేదరమెట్ల నాగేశ్వర రావు గారి ఆస్థి వెంబడి యీ ఆస్థి ప్రహరీ గోడ.
పడమర: కూనూరు నాగిరెడ్డి గారి ఆస్థి వెంబడి యీ ఆస్థి ప్రహరీ గోడ.
ఉత్తరం: యన్.హెచ్. 5 బైపాస్ రోడ్డు వెంబడి యీ ఆస్థి ప్రహరీ గోడ.

ఈ హద్దుల మధ్య య.2.93.3 సెంట్లు సరియగు చ.గ.14.193.3 స్థలమున్నూ, యిందులోని ఆర్.సి.సి. మేడ యిల్లు ఎ.సి.సి. రేకుల గోడౌనులు, లేబర్ క్వార్టర్స్, సదరు ఆస్థికి సంబంధించిన ఆఫీసు రూమ్, కాటా, ఫిట్టర్ రూమ్స్, కప్పు, కలప, కిటికీలు, ద్వారబంధములు లెట్రిన్, బాత్రూమ్, యావద్విశిష్టకులతో సహా సదరు ఆస్థికి అమర్చియున్న, యస్.సి.నెం.72684 రు, కరెంటు కనెక్షన్ హక్కుడిపాజిట్ తో సహా మరియు మోటారుతో సహా.

ఇట్లు
గంగరాజు జగదీశ చంద్రబాబు, న్యాయవాది,
డోర్.నెం.5-50-24A, 6/14 బ్రాడీపేట, గుంటూరు.
సెల్ నెం.9490450566

ఆస్పత్రిని సందర్శించిన అభివృద్ధి కమిటీ సభ్యులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిని అభివద్ధి కమిటీ సభ్యులు తులసి రామచంద్ర ప్రభు, డాక్టర్ శనక్కాయల ఉమా శంకర్, శనివారం సందర్శించారు. ఆసుపత్రి వివిధ విభాగాలను పరిశీలించారు. ఆసుపత్రిలో జరగాల్సిన అభివద్ధి గురించి వారు సమీక్ష చేశారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ రెండు రోజుల క్రితం కలెక్టరేట్ లో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన సమావేశం లో 60 అంశాలపై సమీక్ష చేశారని చెప్పారు. ఆయా అంశాలపై సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారని తెలిపారు. రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకుంటా మని ఆయన తెలిపారు. రాష్ట్ర రిఫరల్ ఆసుపత్రి గా ఆసుపత్రి ని అభివద్ధి దిశగా ప్రాధాన్యత కల్పించేందుకు ప్రభుత్వం కషి చేస్తోందని ఆయన అన్నారు. తులసి సీడ్స్ యం డి యోగేష్ చంద్ర, ఉగ్గిరాల సీతారామయ్య, ఏ డి నాగేశ్వరావు, జె డి సుధారాణి, డాక్టర్ సతీష్ కుమార్, డాక్టర్ వెంకట కిరణ్, ఇంజనీరింగ్ అధికారులు రత్తయ్య,ఏవో ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

సైబర్ నేరాల నియంత్రణకు శిక్షణ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

సైబర్ క్రైమ్స్, ఆన్లైన్ మోసాలపై జిల్లా పోలీసు కంప్యూటర్ సిబ్బందికి జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం జిల్లా ఎస్పి సతీష్‌కుమార్ శిక్షణ ఇచ్చారు. ప్రజలందరూ సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాల పై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో సిబ్బందికి సైబర్ నేరాలపట్ల అవగాహన ముఖ్యమని తెలిపారు. అదే విధంగా సాంకేతిక పరిజ్ఞానంతోనే సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయవచ్చుని తెలిపారు.సైబర్ మోసాలు జరిగినప్పుడు టోల్ ఫ్రీ నంబర్ అయిన 1930 సంప్రదించే విధంగా ప్రజలకు అవగాహన అవసరమన్నారు. మహిళా కానిస్టేబుల్స్ అయిన కంప్యూటర్ ఆపరేటర్లకు మీరు గుర్తింపు తెచ్చుకునే విధంగా పనిచేయాలని కోరారు.

గుంటూరులో నేడు మెగా జాబ్‌మేళా

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో స్థానిక పాటిబండ్ల సీతారామయ్య హై స్కూల్ ప్రాంగణంలో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం వరకు జాబ్ మేళా నిర్వహించనున్నారు. మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని మాధవి పిలుపునిచ్చారు.శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఈ జాబ్ మేళాకు సుమారు 30 కంపెనీలు హెచ్ఆర్ ప్రతినిధులు ఈ యొక్క జాబ్ మేళాకు హాజరైన వారిలో తమ తమ సంస్థలకు అనువైన అభ్యర్థులను ఎంపిక చేసుకుంటారన్నారు. నిరుద్యోగ యువత ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కాళ్ల పై తాము నిలబడి జీవించాలని ఎమ్మెల్యే సూచించారు.పదవ తరగతి నుంచి పిజి చదవిన వారు హాజరు కావచ్చునని తెలిపారు.

జిందాల్ ప్లాంట్‌ను సందర్శించిన పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ చైర్మన్

ప్రజాశక్తి-గుంటూరు



ప్లాంట్ వివరాలు కృష్ణయ్యకు తెలియజేస్తున్న అధికారులు

వ్యర్థాల నిర్వహణ పటిష్టంగా, ప్రణాళికా బద్దంగా చేపట్టినప్పుడే పర్యావరణ పరిరక్షణ, రోజువారీ ఉత్పత్తి అవుతున్న వ్యర్థాల సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ పి.కష్ణయ్య తెలిపారు. శనివారం నాయుడు పేటలోని జిందాల్ అర్బన్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్‌ని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు, జిల్లా జాయింట్ కలెక్టర్ భార్గవ తేజ, వివిధ మునిసిపాలిటీల కమిషనర్లు, ప్రజారోగ్య అధికారులతో కలిసి పరిశీలించారు. జిందాల్ ఏపి ప్రాజెక్ట్స్ ప్రెసిడెంట్ ఎం.వి.చారి ప్లాంట్ సామర్థ్యం, పనితీరు, అవసరమైన వ్యర్థాలు, ఏ మున్సిపాల్టీల నుండి ఎంత చెత్త సరఫరా అవుతుంది, ఎంత విద్యుత్ ఉత్పత్తి అవుతుంది, తదితర వివరాలు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరిచారు. ఈ సందర్భంగా కష్ణయ్య మాట్లాడుతూ ప్రస్తుతం ప్రతి నగరపాలక సంస్థ, మున్సిపాలిటీల్లో వ్యర్థాల నిర్వహణ పెద్ద సమస్యగా ఉందని, ఉత్పత్తి అవుతున్న వ్యర్థాలను ఒక చోట డంప్ చేయడం ద్వారా స్థలాభావం సమస్య కూడా ఎదురవుతుందన్నారు. వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ల ద్వారా వ్యర్థాల నిర్వహణ తేలిక అవడంతో పాటు విద్యుత్ వంటి అదనపు వనరులు కూడా వస్తాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణహిత వ్యర్థాల నిర్వహణకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, అందుకు తగిన విధంగా ప్రోత్సాహం అందిస్తుందని పేర్కొన్నారు.అనంతరం ప్రాజెక్ట్ పరిసరాల్లో కష్ణయ్య, ఇతర అధికారులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో జిఎంసి ఈఈ కొండారెడ్డి, ఏపిపిసిబి జాయింట్ చీఫ్ ఇంజినీర్ రాజశేఖర్, జాయింట్ చీఫ్ మునిస్వామి నాయుడు, గుంటూరు ఈఈ నజీనా బేగం, జిందాల్ ప్లాంట్

విధుల్లో చేరిన నూతన పంచాయతీ కార్యదర్శులు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రభుత్వ సాధారణ బదిలీల్లో భాగంగా గుంటూరు రూరల్ మండలంలో నియమితులైన వివిధ అధికారులు విధుల్లో చేరారు. శని వారం ఆయా అధికారులతో ఎంపిడిఒ బండి శ్రీనివాస్ సమావేశం అయ్యారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మండలంలో అమలు చేయటానికి అధికారులు పూర్తి స్థాయిలో కృషి చేయాలని ఆయన కోరారు. కార్యాలయ అధికారిగా కె.సాగర్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్‌గా సిహెచ్ ఝాన్సీరాణి, జూనియర్ అసిస్టెంట్‌గా ఆర్.సూర్యమేఘన విధుల్లో చేరారు. అదేవిధంగా పంచాయితీ కార్యదర్శులుగా చల్లావారిపాలెం గ్రామానికి ఏఎన్‌వి సత్యానంద్, చినపలకలూరుకు ఎస్.విజయశ్రీ, గొర్లవారిపాలెం ఎ.శ్రీదేవి, జొన్నలగడ్డ యం.ఆంజనేయప్రసాద్, లాల్‌పురం ఎస్.కె.మహబూబ్ సుభాని, మల్లవరం బి.రోజా ప్రకాష్, ఓబులు నాయుడుపాలెం ఎన్.నాగదుర్గ, తోకవారిపాలెం టి.బాలచంద్ర, వెంగళాయపాలెం సెక్రెటరీగా వి.రవి విధుల్లో చేరారు. సమావేశంలో ఇఒపిఆర్‌డి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



పంచాయతీ కార్యదర్శులు, సిబ్బందితో సమావేశమైన ఎంపిడిఒ

దావాసమన్లు

IN THE COURT OF THE HON'BLE PRL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR

OS No:806/ 2020

Between:
State Bank Of India, RACPC Guntur,
Rep.by it's Chief Manager ....Plaintiff
And
Pulugu Sai & Another ... Defendants
To.
D-1: Pulugu Sai, S/o. Siva Nageswara Rao,
D-2: Pulugu Madhavi,W/o. Adhi Narayana, Both are R/o. #12-25-124, Leela Mahal Road, Behind Prabhu Medicals, Kothapet, Guntur

పై నెంబరు దావాలో ప్రతివాదులు అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:11-11-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:11-11-2024

**.కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.**

దావాసమన్లు

IN THE COURT OF THE HON'BLE PRL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR

OS No:570/ 2022

Between:
State Bank Of India,SMEC,Guntur
Rep.by it's Chief Manager ....Plaintiff
And
Sanam Nalini .. Defendant
To.
Sanam Nalini, W/o.Naga Raju, R/o. #7-6-449, 1/6, Sanjeevaiah Nagar, Guntur

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:14-11-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:14-11-2024

**కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.**

దావాసమన్లు

IN THE COURT OF THE HON'BLE III ADDL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR

OS No:821/ 2022

Between:
State Bank Of India,SMEC,Guntur,
Rep.by it's Chief Manager ....Plaintiff
And
Patchala Vijaya Kumar…….. Defendant
To.
Patchala Vijaya Kumar, S/o.M.Prakasa Rao, R/o. # 7-6-616/3, 2/7, Sanjeevaiah Nagar, Guntur

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:25-11-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:25-11-2024

**కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.**

NOTICE

IN THE COURT OF THE HON'BLE V ADDL.DIST.JUDGE::GUNTUR

M.V.O.P.No:1189/ 2023

Between:
Vallala Sandhya Rani & Others
…… Petitioners
And
Siringula Akhil Anand & Others
..... Respondents
To,
R-2: Kommisetty Ashok Kumar,
S/o. Srinivasa Rao, R/o.D.No.7-6-846,
Rajeev Gandhi Nagar, 10th line, Guntur,
Guntur Dt. (Policy Holder of Ertiga smart Car bearing No. AP 39 HD 7146)

పై నెంబరు O.P.ని పిటీషనర్లు యాక్సిడెంటుకి నష్టపరిహారము కోరుచూ దాఖలు చేయగా సదరు పిటీషన్ లో 2వ రెస్పాండెంట్ అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది:01-11-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ.గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోనవలెను. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:01-11-2024

**తోట శ్రీనివాస రావు,
మేడగం శ్రీనివాస రెడ్డి,
పిటీషనర్లు తరపు అడ్వకేట్స్,
గుంటూరు,**

NOTICE

IN THE COURT OF THE HON'BLE V ADDL.DIST.JUDGE::GUNTUR

M.V.O.P.No:716/ 2023

Between:
Gali Syam & Another…… Petitioners
And
Selvaraj Rajkumar & Others
... Respondents
To,
R-1: Selvaraj Rajkumar, S/o. Selvaraj, R/o. Door No. 3-21,GV Paradise, B Block, South Park Street, Venkatapuram, Ambattur, Tiruvallur, Tamil Nadu – 600053 (Driver OfThe Lorry Bearing No. TN 95 J 4280)

పై నెంబరు O.P ని పిటీషనర్లు యాక్సిడెంటుకి నష్టపరిహారము కోరుచూ దాఖలు చేయగా సదరు పిటీషన్‌లో 1వ రెస్పాండెంట్ అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది:12-11-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ.గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోనవలెను. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున విచారించి తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:12-11-2024

**కొమ్మారెడ్డి రామకృష్ణా రెడ్డి,
పిటీషనర్లు తరపు అడ్వకేట్,
గుంటూరు,**

దావాసమన్లు

IN THE COURT OF THE HON'BLE PRL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR

OS No:1218/ 2022

Between:
State Bank Of India,SMEC,Guntur,
Rep.by it's Chief Manager ....Plaintiff
And
Thota Rama Krishna ….. Defendant
To.
Thota Rama Krishna, S/o.Sai Babu,
R/o. Rajagari Thota, 2nd Line,
Ramalayam Street, Guntur

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:23-10-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:23-10-2024

**కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.**

దావాసమన్లు

IN THE COURT OF THE HON'BLE PRL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR

OS No:1243/ 2020

Between:
State Bank Of India,SMEC,Guntur,
Rep.by it's Chief Manager ....Plaintiff
And
M/s. Chandana Cut Pieces Rep. by its Prop. B.S.Chandra Sekhar, …Defendant
To.
M/s. Chandana Cut Pieces Rep. by its Prop. B.S.Chandra Sekhar, R/o.# 9-11-48, Somuvari Street, Kothapet, Guntur.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది: 23-10-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:23-10-2024

**కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.**

దావాసమన్లు

IN THE COURT OF THE HON'BLE PRL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR

OS No:630/ 2022

Between:
State Bank Of India,SMEC,Guntur,
Rep.by it's Chief Manager ....Plaintiff
And
Jilla Adamu ….. Defendant
To.
Jilla Adamu, S/o. Janu, R/o. # 10- 25,
Mission Forum, Adavithakkellapadu,
Guntur.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:23-10-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:23-10-2024

**కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.**

దావాసమన్లు

IN THE COURT OF THE HON'BLE PRL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR

OS No:445/ 2022

Between:
State Bank Of India,SMEC,Guntur,
Rep.by it's Chief Manager ....Plaintiff
And
Yaddanapalli Pushpa Raju Proprietor
Y.P.R Lighting and Sounds ….. Defendant
To.
Yaddanapalli Pushpa Raju Proprietor
Y.P.R Lighting and Sounds, R/o. #20-18-509, Nimmalapeta, R.Agraharam, Guntur.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:23-10-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:23-10-2024

**.కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.**

దావాసమన్లు

IN THE COURT OF THE HON'BLE PRL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR

OS No:230/ 2022

Between:
State Bank Of India,SMEC,Guntur,
Rep.by it's Chief Manager ....Plaintiff
And
M/s. Harsha Industries Rep. by its
Prop. I.Naga Mani, ….. Defendant
To.
M/s. Harsha Industries Rep. by its Prop. I.Naga Mani, R/o. 1/4th Line, Pattabhi Sitaramaiah Nagar, Nagaralu, Guntur.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:23-10-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:23-10-2024

**.కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.**

దావాసమన్లు

IN THE COURT OF THE HON'BLE PRL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR

OS No:870/ 2022

Between:
State Bank Of India,SMEC,Guntur,
Rep.by it's Chief Manager ....Plaintiff
And
Kolagani Elisha …….. Defendant
To.
Kolagani Elisha, S/o. Subba Rao, R/o. # 16-6-97, Christianpeta, Old Guntur, Guntur.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:28-10-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:28-10-2024

**కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.**

దావాసమన్లు

IN THE COURT OF THE HON'BLE PRL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR

O.S. No.786/2020

Between:
State Bank of India, RACPC, Guntur Rep. by its Manager – Recovery……Plaintiff
And
Golithi Mallika Rani …….. Defendant
To.
Golithi Mallika Rani, W/o. Late Durga Prasad, R/o. Block No. 11. Rajiv Gruha Kalpa Apartments, Pedapalakaluru, Guntur..

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:22-10-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:22-10-2024

**కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.**

దావాసమన్లు

IN THE COURT OF THE HON'BLE PRL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR

O.S. No.778/2020

Between:
State Bank of India, RACPC, Guntur Rep. by its Manager – Recovery……Plaintiff
And
Pemma Venkatesh and Another
…….. Defendants
To.
D-1: Pemma Venkatesh, S/o. Venkata Ramaiah,
D-2: Pemma Venkata Ramaiah, S/o. Koti Narayana,Both are R/o. #74, Chaitanyapuri Road, 1 st Line, Koritepadu, Guntur.

పై నెంబరు దావాలో ప్రతివాదులు అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:22-10-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:22-10-2024

**కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.**

దావాసమన్లు

IN THE COURT OF THE HON'BLE PRL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR

OS No:634/ 2022

Between:
State Bank Of India,SMEC,Guntur,
Rep.by it's Chief Manager ....Plaintiff
And
Nune Venkata Swamy …….. Defendant
To.
Nune Venkata Swamy, S/o.Robert, R/o.#7-6-697, 2nd Line, Sanjeevaiah Nagar, Guntur

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:05-11-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:05-11-2024

**కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.**

దావాసమన్లు

IN THE COURT OF THE HON'BLE III ADDL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR

OS No:486/ 2023

Between:
State Bank Of India,SMEC,Guntur,
Rep.by it's Chief Manager ....Plaintiff
And
Sree Lalitha Kirana and General Stores, Rep. by it's Prop. Pathangi Manju
….. Defendant
To.
Sree Lalitha Kirana and General Stores, Rep. by it's Prop. Pathangi Manju, R/o. 4/6, A.T.Agraharam,, Near Nirmala Convent, Guntur

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:11-11-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:11-11-2024

**కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.**

శరీర, నేత్రదానంపై పల్నాడు విజ్ఞాన కేంద్రంలో నేడు అవగాహన సదస్సు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట పట్టణం కోటప్పకొండ రోడ్డులోని పల్నాడు విజ్ఞాన కేంద్రం వర్కింగ్ కమిటీ ఆధ్వర్యంలో విజ్ఞాన కేంద్రం ప్రాంగణంలో శరీర, నేత్రదానం అంశంపై అవగాహన సదస్సును ఆదివారం నిర్వహిస్తామని విజ్ఞాన కేంద్రం కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ మస్తాన్‌వలి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సదస్సులో ముఖ్య అతిథిగా అమ్మ నేత్ర, అవయవ, శరీర దాన ప్రోత్సాహకుల సంఘం పల్నాడు, గుంటూరు జిల్లాల కో-ఆర్డినేటర్ ఎస్.చలపతిరావు పాల్గొని ప్రసంగిస్తారన్నారు. పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో సదస్సులో పాల్గొనాలని, శరీర దానం, నేత్ర దానం దిశగా ఆలోచించాలని కోరారు. ఈ అంశంపై కార్యాచరణ ప్రారంభించడానికి ఒక సబ్‌కమిటీని ఈ సదస్సు సందర్భంగా ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. శరీర దానం, నేత్ర దానం ఏ విధంగా చేయాలి దాని ప్రయోజనాలు తదితర అంశాలపై అవగాహన కల్పించడంతోపాటు అందుకు అవసరమైన దరఖాస్తు ఫారాలు కూడా సదస్సులో అందిస్తామని తెలిపారు. మరిన్ని వివరాలకు 9491369330, 9177479788, 9246493157 ఫోన్ నంబర్లకు సంప్రదించాలని సూచించారు.



ఉచిత ఇసుక కోసం సిపిఎం వినతి

ప్రజాశక్తి - నకరికల్లు

ఉచిత ఇసుకను వెంటనే అందుబాటులోకి తేవాలని సిపిఎం డిమాండ్ చేసింది. ఈ మేరకు భవన నిర్మాణ కార్మికులతో కలిసి సిపిఎం నాయకులు తహాశీల్దార్ కార్యాలయంలో శనివారం వినతిపత్రం ఇచ్చారు. సిపిఎం మండల కార్యదర్శి జి.పిచ్చారావు మాట్లాడుతూ ఇసుక అందుబాటులో లేకపోవడంతో భవన నిర్మాణ కార్మికులకు నాలుగు నెలల నుంచి పనుల్లేక ఇతర ప్రాంతాలకు వలసెళు్తన్నారని చెప్పారు. ప్రతి భవన నిర్మాణ కార్మికుడికి రూ.10 వేల ఆర్థిక సాయం అందించాలని కోరారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ కుట్రలు మానుకోవాలని కోరారు. ఇ.లక్ష్మారెడ్డి, సిహెచ్.కోటేశ్వరరావు, ఎ.వెంకటేశ్వర్లు, ఇ.అప్పిరెడ్డి పాల్గొన్నారు.

నరసరావుపేటలో 8న జాబ్‌మేళా

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

డిపార్ట్మెంట్ ఆఫ్ స్కిల్స్ డెవలప్మెంట్ అండ్ ట్రైనింగ్ అధ్వర్యంలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్, సీడాప్ అధ్వర్యంలో మంగళవారం జాబ్‌మేళాను నిర్వహించనున్నట్లు పల్నాడు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఇ.తమ్మాజీరావు శనివారం తెలిపారు. నరసరావుపేటలోని కలెక్టర్ కార్యాలయానికి సమీపంలో ఉన్న పల్నాడు జిల్లా ఎపిఎస్ఎస్‌డిసి స్కిల్‌హబ్, న్యాక్ ట్రైనింగ్ సెంటర్‌లో నిర్వహించే జాబ్‌మేళాను నరసరావుపేట నియోజకవర్గ పరిసర ప్రాంత యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. టాటా కాపిటల్, పేటియం, జయలక్ష్మి ఆటోమోటివ్ పివిటి లిమిటెడ్, మాస్టర్‌మైండ్స్, ఐలా అగ్రి సర్వీసెస్ తదితర కంపెనీల ప్రతినిధులు హాజరవుతారని పేర్కొన్నారు. విద్యార్హత ఆధారంగా రూ,12 వేల నుండి రూ.35 వేలు జీతం ఉంటుందని తెలిపారు. పదో తరగతి, ఇంటర్, ఐటిఐ, డిగ్రీ, బీటెక్, డిప్లొమా, ఫార్మసి, పీజీ చదివిన 18-40 ఏళ్ల వారు బయోడేటా లేదా రెజ్యూమ్‌తో పాటు ధ్రువపత్రాలు పాస్‌పోర్ట్ ఫొటోతో ఇంటర్వ్యూలకు హాజరవ్వాలని సూచించారు. తొలుత https://naipunyam.ap.gov.in వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని, వివరాలకు 9160200652, 7702921219 ఫోన్ నంబర్లకు సంప్రదించాలని సూచించారు.

పారిశుధ్య కార్మికుల మెరుపుసమ్మె

రాజకీయ కారణాలతో తొలగించిన వారిని విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ - కమిషనర్ తీరుపై విమర్శలు

ప్రజాశక్తి - దాచేపల్లి

కూటమి ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజుల్లోనే కార్మికులపై వేటు పడింది. దాచేపల్లి నగర పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న కార్మికులను రాజకీయ కారణాలతో తొలగించగా దీనిపై 40 రోజు నుండి మున్సిపల్ కమిషనర్‌కు కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు విన్నవిస్తూ వచ్చారు. పరిశీలిస్తామని చెప్పిన కమిషనర్ చర్యలేమీ తీసుకోపోవడంతో కార్మికులు శనివారం మెరుపుసమ్మెకు పూనుకున్నారు. తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకునే వరకూ తాము విధులకు హాజరుకాబోమని స్పష్టం చేశారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్‌కు నోటీసు ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ కమిషనర్ రాజకీయ పార్టీలకు కొమ్ముకాయకుండా తన అధికారాలను ఉపయోగించాలని కోరారు. సాగవేత ధోరణి కాకుండా కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని, లేకుంటే సమ్మెను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కౌన్సిల్ తీర్మానం లేకుండా, కౌన్సిల్ సభ్యుల అనుమతి లేకుండా కార్మికులను తొలగించడం నిబంధనలకు విరుద్ధమన్నారు. కార్మికులను తొలగించడానికి మెజారిటీ కౌన్సిల్ సభ్యులు వ్యతిరేకంగా ఉనా కమిషనర్ అధికార పార్టీ చెప్పుచేతల్లో ఉంటూ వారు చెప్పిందల్లా చేస్తున్నారని దుయ్యబట్టారు. ఇకనైనా ఈ తీరు మార్చుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) పల్నాడు జిల్లా కార్యదర్శి సిలార్ మసూద్, నాయకులు ఆంజనేయరాజు, కార్మికులు పాల్గొన్నారు.



మున్సిపల్ కమిషనర్‌కు నోటీసు ఇస్తున్న కార్మికులు

ఎద్దువాగుపై హై లెవల్ బ్రిడ్జీని నిర్మించాలి : సిపిఎం



ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

కూటమి ప్రభుత్వం హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. మండలంలోని కందులవారిపాలెం శాఖ మహాసభ శనివారం జరిగింది. విజయకుమార్ మాట్లాడుతూ గ్రామంలో 2016లో టిడిపి హయాంలో నిర్మించిన పక్క గృహాలకు బిల్లును విడుదల చేయాలన్నారు. ఈ సందర్భంగా మహాసభలో పలు తీర్మానాలను ఆమోదించారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులిచ్చి బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని, ఓసీ కౌల్దార్లకూ అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయాలని, కందులువారిపాలెం-రెంటపాళ్ల మధ్యలో ఎద్దు వాగుపై లో లెవెల్ చప్టా స్థానంలో హైలెవల్ బ్రిడ్జిని నిర్మించాలని మహాసభ డిమాండ్ చేసింది. కందులవారిపాలేనికి బస్సు సౌకర్యం మెరుగుపరచాలని, గ్రామంలో మురుగు కాల్వలను, వీధిలైట్లు మరమ్మతులు వెంటనే చేయాలని, ఉపాధి హామీ మహిళా కూలీలకు పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని కోరింది. అనంతరం శాఖ కార్యదర్శిగా చలువాది లక్ష్మీనారాయణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిపిఎం మండల కార్యదర్శి పి.మహేష్, ఎం.నరసింహారావు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-పిడుగురాళ్ల

సిపిఎం మాచవరం మండల మహాసభ స్థానిక షాదీఖానాలో గోపిశెట్టి సత్యనారాయణ అధ్యక్షతన శనివారం జరిగింది. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు, నాయకులు డి.శివకుమారి మాట్లాడారు. అదనపు విద్యుత్ ఛార్జీలు పెంపుదల ప్రతిపాదనను విరమించాలని, అన్నదాత సుఖీభవ కింద రూ.20 వేల పెట్టుబడి సాయాన్ని వెంటనే ఇవ్వాలని, ఉచితంగా ఇసుక విధానాన్ని అమలు చేయాలని, పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తీర్మానాలను మహాసభ ఆమోదించింది. ఈ సందర్భంగా శాఖ నూతన కార్యదర్శిగా షేక్ మస్తాన్‌వలిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నాయకులు టి.శ్రీనివాసరావు, బ్రహ్మానాయుడు, జి.సత్యనారాయణ, మస్తాన్‌వలి పాల్గొన్నారు.



అమరావతి, నూజివీడులో విజయ్ డిజిటల్స్ నూతన షోరూంలు

ప్రజాశక్తి - అమరావతి : ఎలక్ట్రానిక్స్ గృహోపకరణాల షోరూం విజయ్ డిజిటల్ నూతన షోరూంలను అమరావతిలో, నూజివీడులో ప్రారంభించారు. అమరావతిలో పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్‌కుమార్, నూజివీడులో నూజివీడు సీడ్స్ అధినేత మండవ వెంకటరామయ్య, డాక్టర్ మండవ గంగాధర్ ప్రారంభించారు. నాలుగు దశాబ్దాలకుపైగా ఎలక్ట్రానిక్స్ గృహోపకరణాల విక్రయంలో గుంటూరు, కృష్ణా, ప్రకాశం జిల్లాల్లో అనేక షోరూంలు కలిగి కష్టమర్లకు అత్యుత్తమ సేవలు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్‌కుమార్ చెప్పారు. నూజివీడులో ప్రపంచ శ్రేణి ఎలక్ట్రానిక్స్, గృహోపకరణలు అందించటం అభినందనీయని మండవ గంగాధర్ అన్నారు. విజయ్ డిజిటల్ మేనేజింగ్ డైరెక్టర్ జవ్వాది రాహుల్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జయశ్రీ మాట్లాడుతూ నాణ్యమైన గృహోపకరణలు అందించటంతోపాటు, విక్రయ అనంతరం కంపెనీల సహకారంతో ఉత్తమ సేవలు అందిస్తున్నామన్నారు. విజయ్ డిజిటల్స్ గ్రూప్ సంస్థల వ్యవస్థాపకులు జవ్వాది గంగాధరరావు మాట్లాడుతూ లాభాలే ధ్యేయం కాకుండా నాణ్యమైన గృహోపకరణలు అందిస్తున్నామని చెప్పారు. జవ్వాది ఉషాకిరణ్ మాట్లాడుతూ దసరా, దీపావళి సందర్భంగా సరసమైన ధరలతోపాటు, ప్రత్యేక డిస్కౌంట్స్ అందిస్తున్నామని కష్టమర్లు వినియోగించుకోవాలని కోరారు.

పంట నష్టపరిహారంలో కౌల్దార్లకు అన్యాయం

- **పూర్తిస్థాయిలో నమోదు చేయలేదని బాధితుల ఆవేదన**
- **గ్రామాల్లో కౌలురైతు సంఘం పరిశీలన**



ప్రజాశక్తి - అమరావతి

ఇటీవల వరదల వల్ల వాటిల్లిన పంట నష్టపరిహారం జమలో కౌలురైతులకు అన్యాయం జరిగిందని కౌలురైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి వై.రాధాకృష్ణ విమర్శించారు. ఈ నేపథ్యంలో కౌలురైతుల సమస్యల పరిష్కారం కోసం విజయవాడలో 8వ తేదీన నిర్వహించే రాష్ట్రస్థాయి సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు మండలంలోని యండ్రాయి, చావపాడు, పెదమద్దూరు, వైకుంఠపురం, అమరావతి, నరుకుళ్లపాడు గ్రామాల్లో నాయకులు బి.సూరిబాబు, రాజుతో కలిసి శనివారం పర్యటించారు. వరదలలో పంట నష్టపోయిన రైతుల వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా నాయకులు ఎదుట రైతులు, కౌలురైతులు తమ ఆవేదనను వెలిబుచ్చారు. పైర్లు దెబ్బతిన్న పొలాలన్నింటినీ నమోదు చేయాలేదని, వాగుపక్క నున్న భూములనే నమోదు చేయాలని అధికారులు చెప్పారంటున్నారని, ఎక్కువ పొలం దెబ్బతిన్నా ఒక్కొక్కరి పేరుమీద రెండు మూడెకరాలే నమోదు చేశారని, కాస్త సొంతపొలం ఉండి మిగతా కౌలుకు సాగు చేస్తున్నవారికి సంబంధించి సొంతపొలానికే పరిహారమిచ్చారని వివరించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ గుర్తింపు కార్డుతో సంబంధం లేకుండా వాస్తవ సాగు రైతులను ఈ-క్రాప్‌లో నమోదు చేయాలని వ్యవసాయ శాఖ రాష్ట్ర కమిషనర్ చెప్పినా నమోదు చేయలేదని, దీంతో పంటల బీమా పరిహారాన్ని రైతులు కోల్పోతున్నారని చెప్పారు. వైకుంఠపురంలో 1950లో సొసైటీగా ఏర్పాటు చేసి ఇచ్చిన భూమిని ఒక్కొక్కరికి 1. 27 ఎకరాల చొప్పున 68 మందికి డి.కె పట్టాలిచ్చారని, మొత్తం 86 ఎకరాల భూమిని 32 మంది రైతులు సాగుచేస్తున్నారని తెలిపారు. ఈ పొలంలో పత్తి, కంది, మినుము పంటలు సాగు చేయగా వరదలకు పైర్లు దెబ్బతిన్నాయని, అయినా అధికారులు నమోదు చేయలేదని అన్నారు. ఇప్పటికైనా క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించాలని, బాధిత రైతులందరికీ పరిహారం దక్కేలా చూడాలని కోరారు. ఈ దిశగా ప్రభుత్వమూ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రెండవ పంట వేసుకోవడానికి అవసరమైన శనగ, కంది విత్తనాలను రైతు సేవా కేంద్రాల ద్వారా ఉచితంగా ఇవ్వాలని, ఎన్నికల హామీ మేరకు పెట్టుబడి సాయం కింద రూ.20 వేలు ఇవ్వాలని, ఉచిత పంటలబీమా అమలు చేయాలని డిమాండ్ చేశారు.



ప్రజాశక్తి - క్రోసూరు

వానలు, వరదల కారణంగా పంట నష్టపోయిన రైతులు, కౌలురైతులకు నిబంధనలతో నిమిత్తం లేకుండా పరిహారం అందించాలని కౌలురైతు సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం ఆధ్వర్యంలో బయ్యవరానికి చెందిన బాధిత రైతులు తహాశీల్దార్‌కు శనివారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా కౌలురైతు సంఘం మండల కార్యదర్శి టి.హనుమంతరావు మాట్లాడుతూ ఊటుకూరు రెవెన్యూ పరిధిలో సాగు చేస్తున్న బయ్యవరంలోని కౌలు రైతులు పరిహారం విషయమై అధికారులకు పలుమార్లు విన్నవించినా పరిహారం దక్కలేదని, భూ యజమానులు అడ్డుకుంటున్నట్లు రైతుసేవా కేంద్రం సిబ్బంది చెబుతున్నారని తెలిపారు. ముందుగా కౌలు చెల్లించి ఇప్పటికే ఎకరానికి రూ.40-50 వేలు పెట్టుబడి పెట్టిన కౌలురైతులకే పరిహారం అందించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. తహాశీల్దార్ స్పందిస్తూ విప్పర్ల, ఊటుకూరు రెవెన్యూ ప్రాంతాల్లో పంట ఎక్కువ నష్టపోయిన నేపథ్యంలో రెండోసారి కూడా నష్టపరిహారం అంచనాలు వేశామని, ఇప్పటికే కొంతమందికి నష్టపరిహారం అందించామని చెప్పారు. మిగతా వారికి కూడా రెండవ దశలో నష్టపరిహారం చెల్లిస్తామన్నారు. కౌల్దార్లకు గుర్తింపు కార్డులుండి, ఈ-క్రాప్ నమోదు చేయించుకుంటే ఈ ఇబ్బందులుండవని, రబీ నుండైనా కార్డులు తీసుకోవాలని సూచించారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో బి.మందిరం, జె.శంకరు, బి.జ్యోతి, పి.చిన్ననాగేశ్వరరావు, పి.చిన్నబాలనాగు ఉన్నారు.

అధికారుల పనితీరులో మార్పు రావాలి

- కూటమి ప్రభుత్వం ప్రజల నమ్మకానికి దీటుగా పనిచేయాలి
- డంపింగ్ యార్డు, నీటికుళాయిలు, పారిశుధ్య సమస్యలను పరిష్కరించాలి
- మున్సిపల్ అధికారుల సమీక్షలో కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని

ప్రజాశక్తి-తెనాలి

ప్రజలు ఎంతో నమ్మకంతో కూటమి ప్రభుత్వానికి అధికారం కట్టబెట్టారని, వారి నమ్మకానికి దీటుగా పనిచేయాలంటే అధికారుల తీరులో మార్పురావాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. పురపాలక సంఘ కార్యాలయంలో శనివారం పురపాలక సంఘం అభివృద్ధిపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్, మాజీ మంత్రి ఆలపాట రాజేంద్రప్రసాద్, జిల్లా కలెక్టర్ ఎం.నాగలక్ష్మి, సబ్ కలెక్టర్ సంజనా సింహ, చైర్‌పర్సన్ తాడిబోయిన రాధికతో కలిసి అధికారులతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కమిషనర్ బి.శేషన్న ద్వారా పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, శానిటేషన్, తాగునీరు, వీదికుక్కల సమస్యలపై తెలుసు కున్నారు. పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, పట్టణ విస్తీర్ణం, జనాబా, అంతర్గత రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థ, తాగునీరు తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కమిషనర్ వివరించారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ గుంతలు పడిన రోడ్లు మరమ్మతులకు టెండర్లు పిలచి, 15రోజుల్లోగా చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను అదేశించారు. పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేకశ్రద్ధ వహించాలన్నారు. అవసరమైతే స్థానికులతో కమిటీ వేయాలన్నారు. అలాగే వీధికుక్కల నియంత్రణకు కేంద్ర ప్రభుత్వం, సుప్రీంకోర్టు మార్గదర్శకాలను అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలన్నారు. తాగునీటి విషయంలో ప్రస్తుతం ఉన్న నీటి కుళాయిలు, ఇంకా ప్రజలకు ఎన్ని అవసరమౌతాయన్న సమగ్ర సర్వే నిర్వహించి, తద్వారా కుళాయిలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పట్టణ శివారు డంపింగ్ యార్డు సమస్య పరిష్కారానికి టెండర్లు పలిచి, దాని తరలింపుకు చర్యలు తీసుకోవాలన్నారు. డంపింగ్ యార్డు ప్రాంతంలో కొబ్బరిబొండాలను రోడ్డుపై పడేస్తున్నారని, వాహనదారుల ప్రాణాలకే ప్రమాదమని, దానిని అరికట్టేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో సిపివో శేషశ్రీ, మున్సిపల్ వైస్‌చైర్యన్లు మాలేపాటి హరిప్రసాద్, అత్తోట నాగవేణి, కౌన్సిలర్లు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి డాక్టర్ చంద్ర శేఖర్

8న విజయవాడ ఎంబివికెలో కౌలురైతుల రాష్ట్ర సదస్సు

జయప్రదం చేయాలని ఎపి కౌలురైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు పిలుపు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్ : అధిక వర్షాలకు పంటలు నీట మునిగి దెబ్బతిన్న కౌలు రైతులను ఆదుకోవాలని, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాగంటి హరిబాబు అన్నారు. శనివారం ఎంటిఎంసీ పరిధిలోని కుంచనపల్లి గ్రామంలో కౌలు రైతులను కలుసుకొని, పంట నష్టపోయిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ ఆగస్టు నెల చివరి లో కురిసిన అధిక వర్షాలకు, బుడమేరు ముంపు, కృష్ణానది వరదల కారణంగా వరి, పసుపు, కంద వంటి పంటలు, తాడేపల్లి మండల ప్రాంతంలోని ఆకుకూరలు నీట మునిగి కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని, నష్టపరిహారాన్ని కౌలు రైతులకు కూడా అందించాలని కౌలు రైతు సంఘం డిమాండ్ చేస్తుందని ఆయన అన్నారు. ప్రభుత్వం పంట నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రకటించిన వరికి రూ. పదివేలు, రూపాయలు, రూ.14వేలు రైతులకు సరిపోయే పరిస్థితి లేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా కౌలు రైతులకు నష్టపరిహారం పూర్తిస్థాయిలో అందడం లేదని ఆయన అన్నారు. నష్టపరిహారం అందని కౌలు రైతులందరు నష్టపరిహారం కోసం అర్జీలు తీసుకొని, సమస్యను పరిష్కరించుకునేందుకు ఈనెల 8వ తేదీన విజయవాడ మాకినేని బసవ పున్నయ్య ఆడిటోరియంలో జరిగే కౌలు రైతుల సదస్సుకు హాజరుకావాలని ఆయన పిలుపును ఇచ్చారు. అధిక వర్షాలకు పంట నష్టపోయిన వరి పొలాలకు ఎకరాకు రూ.25000, వాణిజ్య పంటలకు పెట్టుబడిని బట్టి రూ.60 వేల నుండి లక్ష వరకు పరిహారం ఇవ్వాలని, భూమి స్వభావంతో పని లేకుండా అన్ని పంటలను ఈక్రాఫ్ తో నమోదు చేయాలని, మోటార్లు, ఆయిల్ ఇంజిన్ మోటార్లకు ఎన్యుమారేట్ చేసి, నష్ట పరిహారం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందని అన్నారు. ప్రత్యామ్నాయ పంటలు వేసుకునేందుకు కౌలు రైతులకు విత్తనాలను ఉచితంగా పంపిణీ చేయాలని, రాజకీయ వివక్ష లేకుండా రైతు కౌలు, రైతుల ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకరరావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి కాజా వెంకటేశ్వరరావు, రైతు సంఘం నాయకులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి, అమ్మిశెట్టి రంగారావు, అమ్మిశెట్టి శ్రీనివాసరావు, బొడ్డు శంకర్, బొడ్డు వీరయ్య, సాంబయ్య, యేష య్య, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-తెనాలి : కౌలు రైతుల సమస్మలపై 8న విజయవాడ రాఘవయ్య పార్కు వద్ద ఎంబివికెలో జరిగే సదస్సును జయప్రదం చేయాలని ఏపి రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివసాంబిరెడ్డి పిలుపునిచ్చారు. రూరల్ గ్రామాలు సంగం జాగర్లమూడి, గుడివాడ, కఠెవరం గ్రామాల్లో సదస్సుపై శనివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. సదస్సు కరపత్రాను రైతులతో కలిసి ఆవిష్కరించారు. కౌలు రైతుల సమస్యలపై చర్చిం చేందుకు జరిగే సమావేశంలో కౌలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో పిల్లి కోటేశ్వరరావు, జ్యోతుల కోటేశ్వరరావు, కె.గగారిన్, పి.సుధాకర్; టి.ఏసు పాదం, ఎం.సుజాతాకుమారి, సుశీల, విజయబాబు పాల్గొన్నారు.


రోగులతో మాట్లాడుతున్న మంత్రులు పెమ్మసాని, మనోహర్

రోగులకు పూర్తిస్థాయిలో సేవలందించాలి

హెచ్‌డిఎస్ సమావేశంలో కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్

ప్రజాశక్తి-తెనాలి

ప్రభుత్వ వైద్యశాల నిర్వహణ సంతృప్తినిచ్చిందని, అయితే వైద్యులు సమయపాలన పాటించి రోగులకు పూర్తిస్థాయి వైద్యసేవలు అందించాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. తెనాలి జిల్లా వైద్యశాల అభివృద్ధి కమిటీ సమావేశంలో శనివారం రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. వివిద వార్డులను పరిశీలించి, రోగులతో మాట్లాడారు. వైద్యుల పనితీరు, రోగులకు అందుతున్న సేవలను వారి ద్వారా తెలుసుకున్నారు.డాక్టర్‌లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎలాంటి అవసరం ఉన్నా తన దృష్టికి తేవాలన్నారు. ఆసుపత్రిలో అత్యాధునిక వైద్యసేవలకు సంబంధించి కొన్ని పరికరాలు అవసరమని వైద్యులు చెప్పారని, అది కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానన్నారు. అలాగే దాతల సహ కారం కూడా తీసుకుంటామన్నారు. త్వరలో మరోసారి ఆసుపత్రిని పరిశీలిస్తామన్నారు. మంత్రి మనోహర్ మాట్లాడుతూ ఆసుపత్రి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వం సహకారం తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.నాగలక్ష్మి, సబ్ కలెక్టర్ సంజనా సింహ, సూపరింటెండెంట్ డాక్టర్ సౌభాగ్యవాణి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

స్వతంత్ర ఆలోచనల్ని ప్రోత్సహించే విద్యావిధానం అవసరం

ప్రజాశక్తి-గుంటూరు

యువ మేథో శక్తులైన విద్యార్థులందరినీ పరిశోధనల వైపు మళ్లించాలని కర్ణాటక, హసన్ ప్రాంతంలోని ఎమ్ఈ ఆర్ఐఐఎస్ఈ ఫౌండేషన్ సీఈవో, మల్నాడ్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కార్పొరేట్ అఫైర్స్ డీన్, ప్రొఫెసర్ డాక్టర్ ఏ.గీతాకిరణ్ అన్నారు. వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో 'ఇగ్నైటింగ్ యంగ్ మైండ్స్ ఫర్ రీసెర్చ్' ప్రోగ్రామ్‌ను శనివారం నిర్వహించారు. విద్యార్థుల్లో ఇంటర్ డిసిప్లినరీ పరిశోధన సామర్థ్యాన్ని పెంపొందించే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గీతాకిరణ్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో పరిశోధనలకు రోజు రోజుకు ప్రాధాన్యత పెరుగుతుందని, యువతలో సృజనాత్మకత, జిజ్ఞాస, శక్తిని పరిశోధన వైపు మలచడం అనేది దేశాభివృద్ధికి కీలకం అన్నారు. ఈ నేపథ్యంలో యువ మేధో శక్తులను రగిలించి, వారి ఆలోచనలను పరిశోధన రంగంలోకి నడపించడం ఎంతో ముఖ్యమన్నారు. స్వతంత్ర ఆలోచనలను ప్రోత్స హించే విద్యావిధానాన్ని తీసుకురావడం అవసరమన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మాట్లాడుతూ సాంకేతిక శిబిరాలు, వర్క్‌షాప్‌లు, సైన్స్ ఫెయిర్లు యువతలో ఆవిష్కరణలపై ఆసక్తిని పెంచుతాయన్నారు. సైన్స్, టెక్నాలజీకి సంబంధించిన ప్రాజెక్టులు యువతలోని సజనాత్మకతను వెలికి తీసేందుకు అనువుగా ఉంటాయన్నారు. ఈతరహా కార్యక్రమాలు విద్యార్థులకు తమ ఆలోచనలను ఆచరణలోకి తెచ్చే అవకాశం ఇస్తాయన్నారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రొఫెసర్ గీతాకిరణ్

ఎంసిపిఐ(యు) నాయకులు

కాలువ శ్రీధర్‌కు పలువురు నివాళి

ప్రజాశక్తి-గుంటూరు

సుదీర్ఘకాలం కమ్యూనిస్టు ఉద్యమంలో పని చేసి, గుండెపోటుతో మరనించిన కాల్వ శ్రీధర్ మృతికి వామ పక్షాలు, ప్రజా సంఘాలు నివాళి అర్పించాయి. శనివారం ఉదయం స్వర్ణభారతి నగర్‌లోని ఆయన నివాసంలో శ్రీధర్ భౌతిక ఖాయాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి వేల్పురి నరసింహారావు అధ్యక్షతన జరిగిన సంతాప సందేశ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని శ్రీధర్‌తో ఉన్న అనుబంధాన్ని, ఉద్యమాల్లో ఆయన పాత్రను గుర్తు చేసుకున్నారు. నివాళి అర్పించిన వారిలో రైతుసంఘం నాయకులు కంచుమాటి అజయ్ కుమార్, సిపిఎంఎల్ రెడ్ స్టార్ పొలిటి బ్యూరో సభ్యులు మన్నవ హరిప్రసాద్, తిరుపతయ్య, సిపిఎంఎల్ ప్రజాపోరు నాయకులు పాటిబండ్ల కోటేశ్వరరావు, సీపీఐ (ఎంఎల్) నాయకులు ఉల్లిగడ్డల నాగేశ్వరరావు, సిపియం నగర కార్యదర్శి కె.నళిని కాంత్, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి.శ్రీనివాసరావు, సిఐటియు నగర క్యాదర్శి కె.శ్రీనివాసరావు, రైతు సంఘం నాయకులు కొల్లి రంగారెడ్డి, సీపీఐ నాయకులు శివాజీ, ఆవాజ్ నాయకులు చిష్టీ తదితరులు పాల్గొని నివాళి అర్పించారు.


నివాళి అర్పిస్తున్న వామపక్ష పార్టీలు,ప్రజా సంఘాల నాయకులు



చిప్స్ కాలేజీలో బతుకమ్మ వేడుకలు

ప్రజాశక్తి-గుంటూరు

చేబ్రోలు హనుమయ్య ఫార్మసీ కాలేజిలో దసరా సందర్భంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. విద్యార్థినులు పూలతో బతుకమ్మలు తయారుచేసి, బతుకమ్మ పాటలతో వేడుకలు నిర్వహించారు. ప్రకృతిని ఆరాధించే అతిపెద్ద పండుగ బతుకమ్మ అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.విద్యాధర తెలియజేశారు. అనంతరం బతుకమ్మలను దగ్గరలోని కాలువలో నిజమజ్జనం చేశారు.


సావనీర్ విడుదల చేస్తున్న నాయకులు

పంచాయతీ కార్మికుల సావనీర్ విడుదల

ప్రజాశక్తి-గుంటూరు

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై జరిగిన రాష్ట్ర సదస్సు సావనీర్‌ను సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై నేతాజీ శనివారం పాతగుంటూరులోని సిఐటియు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సదస్సుకు హాజరైన వక్తల ఉపన్యాసాలు, వివిధ రకాల కార్మికులు ఎదుర్కొనే సమస్యలు-పరిష్కార మార్గాలు గురించి, ప్రజా సంఘాల్లో అనుభవం ఉన్న నాయకుల వ్యాసాలతో కూడిన సావనీర్‌ను రూపొందించినట్లు నేతాజి తెలిపారు. కార్మికులకు ఈ సావనీర్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. పంచాయితీ రాష్ట్ర సదస్సు జయప్రదం చేయడానికి సహకరించిన దాతలకు, పెద్దలకు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ, కార్యదర్శి బి.లక్ష్మణరావు, యన్.శివాజీ, సిఐటియు కోశాధికారి సాంబశివరావు, పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధానకార్యదర్శి చింతలశ్రీను, సిఐటియు జిల్లా కౌన్సిల్ మెంబర్ జి.రమణ తదితరులు పాల్గొన్నారు.


ఔట్లెట్ ప్రారంభోత్సవంలో లక్ష్మి శైలజ, శ్యామ్ ప్రసాద్ తదితరులు

తెనాలి డబుల్ హార్స్ ఫస్ట్ బ్రాండ్ అవుట్ లెట్ ప్రారంభం

ప్రజాశక్తి - తెనాలి

ప్రముఖ వ్యాపార దిగ్గజం తెనాలి డబుల్ హార్స్ నూతనంగా ఏర్పాటు చేసిన ఫస్ట్ బ్రాండ్ అవుట్లెట్ శనివారం ప్రారంభించారు. రూరల్ గ్రామం నందివెలుగు నుంచి అత్తోట వెళ్లే మార్గంలో మహాదేవ డాల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఔట్లెట్ ను తెనాలి డబుల్ హార్స్ గ్రూప్ డైరెక్టర్ మునగాల లక్ష్మి శైలజ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా తెనాలి డబుల్ హార్స్ ఎంతోమంది వినియోగదారుల మన్ననలను అందుకుందన్నారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఉత్పత్తులను వినియోగదారులకు పరిచయం చేసి తెనాలి ఖ్యాతిని ఖండాంతరాలకు విస్తరింపజేసిన ఘనత తెనాలి డబుల్ హార్స్ కే దక్కుతుందన్నారు. తెనాలి డబుల్ హార్స్ అధినేత మునగాల మోహన శ్యాంప్రసాద్ మాట్లాడుతూ దేశ విదేశాలతో పాటు తెనాలి రూరల్ ప్రాంతాల ప్రజలకు కూడా తెనాలి డబల్ హార్స్ రుచులను పరిచయం చేసేందుకు ఏర్పాటు చేసిన ఔట్లెట్ మరింత వేగంగా వినియోగదారుల మన్ననలను అందు కుంటుందన్నారు. కార్యక్రమంలో జనరల్ మేనేజర్ పివిఎన్ కృష్ణ ప్రసాద్, పలువురు వ్యాపారులు, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

వడ్డే ఓబన్న విగ్రహానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - మాచర్ల

బ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ సైన్యాన్ని గడగడలాడించిన తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న విగ్రహం ఏర్పాటు అభినందనీయమని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. వడ్డే ఓబన్న విగ్రహ కమిటి ఆధ్వర్యంలో మాచర్ల పట్టణంలోని వెంకటేశ్వర థియేటర్ వద్ద వడ్డే ఓబన్న విగ్రహ ఏర్పాటుకు శనివారం మున్సిపల్ ఛైర్మన్ పోలూరి నరసింహారావుతో కలసి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఓబన్న పోరాటస్ఫూర్తిని భావితరాలకు చాటిచెప్పాటానికి విగ్రహ ఏర్పాటుకు ముందుకొచ్చిన కమిటి సభ్యులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో విగ్రహ కమిటి అధ్యక్షులు కొమెర అనంతరాములు, టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు కొమెర దుర్గారావు, సీనియర్ నాయకులు ఎ.కేశవరెడ్డి, సి. వెంకటరామిరెడ్డి, కె.శివ, ఎం.పెద్ద అంజి, జి.కృష్ణ, మంజుల వెంకటేశ్వర్లు, కె.సాంబ, బి.కుమార్, ఓ.క్రాంతికుమార్ పాల్గొన్నారు.



వాకింగ్ ట్రాక్, సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - నకరికల్లు

వ్యాయామం చేయడం వల్ల ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలిగి ఉంటారని సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీ నారాయణ అన్నారు. శనివారం ఆయన మండలంలోని చల్లగుండ్ల గ్రామంలో శ్రీరామ సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ఉపాధి హామీ పథకం నిధులు రూ.20 లక్షలతో చెరువు కట్టపై వాకింగ్ ట్రాక్, సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చెరువు ద్వారా గ్రామస్తులకు తాగునీరుతో పాటు వ్యాయామం కోసం వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం వాకింగ్ ట్రాక్ పై మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి హరీష్, తెలుగుదేశం నాయకులు మొక్కపాటి రామచంద్రయ్య, షేక్ అలీ బాషా, తహశీల్దారు పుల్లారావు, ఎంపిడిఓ జీ.కాశయ్య, ఇరిగేషన్ ఏఈ కిరణ్ కుమార్, శ్రీరామసేవ ఫౌండేషన్ అధ్యక్షులు వేల్పుల కోటేశ్వరరావు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సాగు సమయంలో మరమ్మతులా..!

ప్రజాశక్తి-ఈపూరు



నాగార్జున సాగర్ కుడి కాల్వ నుండి పెరుమాళ్ళపల్లి మేజర్‌కు సాగర్ జలాలు ప్రవేశించే ప్రాంతాన్ని రైతుసంఘం నాయకులు శనివారం సందర్శించారు. కొంతకాలంగా పెరుమాళ్ళపల్లి మేజర్ కాల్వలో అగ్గిపెట్టవాగు వద్ద సాగర్ జలాలు పొంగి వృథాగా పోతున్నాయని, నీటి ఉధృతి పెరగడంతో నాచు పేరుకుపోయిందని రైతులు తెలిపారు. ఈ నేపథ్యంలో కుడికాల్వ గేటు మూసేందుకు అధికారులు ప్రయత్నిస్తున్న విషయంతో నాయకులు అక్కడికి చేరుకున్నారు. అధికారులతో మాట్లాడారు. గేటు సక్రమంగా పనిచేయకపోవడంతో జెసిబి సాయం తీసుకున్నప్పటికీ ప్రయత్నం ఫలించలేదు. ఈ సందర్భంలో రైతు సంఘం నాయకులు సురేష్‌రాజా అసహనం వ్యక్తం చేశారు. సాగు సమయంలో మరమ్మతు చేయడం అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్ట అన్నారు. సిఐటియు నాయకులు కె.హనుమంత రెడ్డి, రైతు సంఘం నాయకులు ముని వెంకటేశ్వర్లు, శివరామకృష్ణ, సత్యనారాయణ, పెనుమాల వెంకటేశ్వర్లు, వెంకటప్పయ్య, కాసి సురేష్, బొల్లా కృష్ణ, రమేష్, ఎలవర్తి వీరాంజి, సిరిపోతుల సురేంద్ర, నాగేశ్వరావు ఉన్నారు.

సిఐగా కొమ్మాలపాటి చంద్రశేఖర్

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా



గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల విజిలెన్స్ అండ్ ఫోర్స్మెంట్ సిఐ-1గా కొమ్మాలపాటి చంద్రశేఖర్ ఉద్యోగబాధ్యతలు శనివారం స్వీకరించారు. గతంలో పనిచేసిన అక్కిసెట్టి శ్రీహరి నెల్లూరు జిల్లకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో కొమ్మాలపాటి చంద్రశేఖర్ బాధ్యతలు స్వీకరించారు.

ఇఒపిఆర్‌డి గా శరత్

ప్రజాశక్తి - పెదకూరపాడు




పెదకూరపాడు మండలం ఇఒపిఆర్‌డిగా శరత్‌బాబు బాధ్యతలు స్వీకరించారు. పంచాయతీల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తామన్నారు. అందరూ సహకరించాలని కోరారు. ఈయన ప్రకాశం జిల్లా నుండి బదిలీపై కూరపాడుకు చేరారు.

నేడు పట్టభద్రుల సమావేశం

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

ఉమ్మడి కృష్ణ, గుంటూరు జిల్లా 2025 పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఆధ్వర్యంలో జమిందార్ ఫంక్షన్‌హాలులో ఆదివారం పట్టభద్రుల సమావేశం నిర్వహించనున్నట్లు టిడిపి నాయకులు ఒక ప్రకటనలో శనివారం పేర్కొన్నారు. ముఖ్య అతిథులుగా ఎంపి లావు కృష్ణదేవరాయలు, టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్, కృష్ణ, గుంటూరు ఉమ్మడి జిల్లాల కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్, నరసరావుపేట జనసేన నేత సయ్యద్ జిలాని హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. నరసరావుపేట నియోజకవర్గ కూటమి నేతలు, కార్యకర్తలు, పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్‌డే

ప్రజాశక్తి- మాచర్ల రూరల్ : చక్రధర్ డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ డే, ఫైనల్ ఇయర్ సెండ్ ఆఫ్ ఫంక్షన్ శనివారం స్థానిక నరిశెట్టి కళ్యాణ మండపంలో జరిగింది. సమావేశానికి ప్రిన్సిపాల్ సాయి మార్కండేయ రెడ్డి అధ్యక్షత వహించగా లెక్చరర్ జి.వెంకట్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ముఖ్య అతిథి డాక్టర్ గుర్రం రాజశేఖర్ రెడ్డి మాట్లాడారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. డాక్టర్ కుర్రి శివ నాగిరెడ్డి, జూలకంటి పోలిరెడ్డి, మాజీ యార్డ్ చైర్మన్ తాడి వెంకటేశ్వర్ రెడ్డి, కరస్పాండెంట్ జున్నా శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్ నగూర్ వలి, ఎమ్.మహేశ్వర్ రెడ్డి, గ్రీనరీ మాజీ డైరెక్టర్ జానీ, లయన్స్ క్లబ్ ఆఫ్ పల్నాడు అధ్యక్షులు కెపి.చంద్రశేఖర్‌రెడ్డి, కుర్రి భువనేశ్వర్‌రెడ్డి, రోషిరెడ్డి, అధ్యాపకులు నవీన్ రెడ్డి, గురవయ్య రాణి పాల్గొన్నారు.

ఇసుక అందుబాటులోకి తేవాలి

ప్రజాశక్తి- మాచర్ల : ఇసుకను ఉచితంగా ఇచ్చేందుకు అందుబాటులోకి తేవాలని సిపిఐ మాచర్ల ఏరియా కార్యదర్శి మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. స్థానిక సిపిఐ కొమెరా వీరాస్వామి భవనంలో శనివారం ఆయన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఉచితంగా ఇసుకను ఇస్తామన్న ప్రభుత్వం మోసం చేస్తోందన్నారు. కనీసం చూద్దానికి కూడా కనిపించడం లేదని అన్నారు.

ఫిషర్‌మెన్ సొసైటీ అధ్యక్షులుగా అప్పలరాజు

ప్రజాశక్తి - విజయపురిసౌత్



మాచర్ల మండలం విజయపురి సౌత్‌లో శ్రీకనకదుర్గా ఫిషర్ మెన్ కో-ఆపరేటివ్ సొసైటీ ఎన్నికను శనివారం నిర్వహించారు. ఎన్నికల అధికారి బి.రాజేష్ రెడ్డి పర్యవేక్షణలో అధ్యక్షులుగా మైలపల్లి అప్పలరాజు, ఉపాధ్యక్షులుగా ఎరిపల్లి నరిసింహులు, కార్యదర్శిగా చెల్లూరి దేవుడు, కార్యవర్గ సభ్యులుగా చేపల భూలోక్, చోడిపల్లి సింహాద్రి, యజ్జల అప్పారావు, చేపల బంగారు చిట్టి, సురాడా నాగేశ్వరరావు, చెల్లూరి రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన సభ్యులకు జిల్లా మత్స్యశాఖ అధికారి ఎస్.సంజీవరావు నియామక పత్రాలను అందజేసి, అభినందించారు.

నేడు ఉచిత మెగా కంటి వైద్యశిబిరం

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

పట్టణ టిడిపి సీనియర్ నాయకులు ప్రముఖ న్యాయవాది రావిళ్ల లక్ష్మీనారాయణ ద్వితీయ వర్థంతి సందర్భంగా నరసరావుపేట పట్టణం రామిరెడ్డిపేట పాత సమితి ఆఫీస్ వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించనున్నట్లు 24 వ వార్డు టిడిపి ఇన్‌ఛార్జి రావిళ్ల పెద నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అన్నదాన కార్యక్రమంతో పాటు పట్టణంలోని ఎంవి.రెడ్డి నేత్ర వైద్య శాల ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నామన్నారు. పేద ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వార్డు టిడిపి నాయకులు కార్యకర్తలు రావిళ్ల లక్ష్మీనారాయణ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

చట్టాలపై మహిళలకు అవగాహన అవసరం

ప్రజాశక్తి - తుళ్లూరు

మహిళా చట్టాలపై, రక్షణ పొందే అవకాశాలపై అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి, జిల్లా, సెషన్స్ న్యాయమూర్తి ఎం.బబిత అన్నారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాల మేరకు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ కార్యనిర్వాహక అధ్యక్షుల ఆదేశాలతో జాతీయ మహిళా కమిషన్, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం తుళ్లూరులోని ఎంపిడిఓ కార్యాలయంలో గుంటూరు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా మహిళా సాధికారతపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బబిత మాట్లాడుతూ



మాట్లాడుతున్న సెషన్స్ న్యాయమూర్తి బబిత, హాజరైన మహిళలు

న్యాయ విజ్ఞాన సదస్సు లక్ష్యము, ప్రాముఖ్యత, మహిళల అభ్యున్నతి కోసం ఉన్న వివిధ పథకాలను వాటి ద్వారా లబ్ధిపొందేందుకు అవసరమైన సమాచారాన్ని వివరించారు. గుంటూరు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు వైవిఎస్‌బి జి.పార్ధసారధి మాట్లాడుతూ, మహిళలు తమ హక్కుల రక్షణకు, సంక్షేమ పథకాల లబ్ధిని పొందేందుకు అవసరమైన న్యాయ సలహాలు, సహాయాలను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా పొందవచ్చని అన్నారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



విరాళాన్ని మంత్రి లోకేష్‌కు అందజేస్తున్న విద్యార్థులు

వరద బాధితులకు విద్యార్థుల విరాళం

ప్రజాశక్తి - తుళ్లూరు : భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు వరద బాధితుల కోసం విరాళాలు సేకరించారు. మండల పరిధిలోని రాయపూడిలోని శ్రీకృష్ణదేవరాయ జిల్లా పరిషత్ హైస్కూల్‌కు చెందిన శివాజీ భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు వరద బాధితుల సహాయార్థం రూ.20 వేలు విరాళాలు సేకరించారు. ప్రధానోపాధ్యాయులు, కె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్కౌట్ మాస్టర్ వనిమిరెడ్డి విజయ్ కుమార్, ఆంగ్ల ఉపాధ్యాయులు పీరా సాహెబ్, స్కౌట్ విద్యార్థులు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ని కలిసి డిడిని అందజేశారు. విద్యార్థులలో సేవాభావం, దాతృత్వం, తోటివారి పట్ల, సమాజం పట్ల బాధ్యత, నిబద్ధతతో మెలిగేందుకు సేవా కార్యక్రమాలు దోహద పడతాయని విద్యార్థులను మంత్రి లోకేష్ అభినందించారు.

అక్రమార్కులపై చర్యలు తీసుకోండి

ప్రజాశక్తి - తుళ్లూరు : గత ఐదేళ్ల కాలంలో టిటిడిలో కీలకంగా వ్యవహరించి పలు అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని వెంకటపాలెంలోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలో డొక్కా మాట్లాడారు. టిటిడిలో గత ప్రభుత్వంలో కీలక భూమిక పోషించిన కొంతమంది వివిధ ప్రాంతాల్లో పెద్దఎత్తున పొలాలు కొన్నారన్నారు. దానిపై నిగ్గు తేల్చారన్నారు. ఎస్సి వర్గీకరణ అంశం త్వరగా పూర్తయ్యేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అసైన్డ్ రైతులందరికీ కౌలు అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో జమ్ముల శ్రీనివాసరావు, భోగినేని అప్పారావు పాల్గొన్నారు.



దేవాలయంలో ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి శ్రీఅఖిలాండేశ్వరి అమ్మవారి దేవస్థానం, శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా మూడోరోజు అమ్మవారు శ్రీఅన్నపూర్ణాదేవిగా భక్తులకు శనివారం దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కుమారి పూజ నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. వేడుకలో మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ మన్నెం రమేష్ బాబు, అనిత దంపతులు, డాక్టర్ గిరిజ, దేవస్థానం ధర్మకర్త కాలారి సుబ్బారావు, వసంత దంపతులు పాల్గొన్నారు.

ప్యాచ్‌వర్క్‌లు వెంటనే చేపట్టాలి

- నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

ప్రజాశక్తి-గుంటూరు

నగరంలో రోడ్లకు ప్యాచ్ వర్క్‌లు వెంటనే చేపట్టాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం కమిషనర్ పెదపలకలూరు రోడ్డు, జెకెసి కాలేజి రోడ్డు, పట్టాభిపురం, విద్యా నగర్ మెయిన్ రోడ్డు, కెవిపి కాలనీ రోడ్డు, నల్లచెరువు రోడ్డు, జిటి రోడ్డును ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించి ప్యాచ్ వర్క్‌లపై తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని ఆర్‌అండ్‌బి, జిఎంసికి చెందిన ప్రతి రోడ్‌లో ఏవిధమైన పాట్‌హోల్ ఉండడానికి వీలులేదని, తక్షణం ఏఈల వారీగా తమ పరిధిలోని రోడ్ల మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. ప్యాచ్ వర్క్‌లు నాణ్యతతో ఉండాలని లేకుంటే సంబంధిత పర్యవేక్షణ కార్యదర్శులు, అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాట్‌హోల్‌కి చేపట్టే ప్యాచ్ వర్క్‌లకు ముందు, తర్వాత ఫొటోలతో ఫైల్ సిద్ధం చేసుకోవాలన్నారు. నూతనంగా ఏర్పాటు చేసే రోడ్లు తప్పనిసరిగా ఎండ్ టు ఎండ్ ఉండేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. తర్వాత బ్రాడీపేట 4వ లైన్ పరిశీలించి, రెండ్రోజుల్లో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించాలని కాంట్రాక్టర్‌కు స్పష్టం చేశారు. రోడ్డు నిర్మాణ సమయంలో ఎక్కడైనా ఆక్రమణలు ఉంటే పట్టణ ప్రణాళిక అధికారుల సమన్వయంతో తొలగించాలన్నారు. అలాగే డ్రైన్లపై స్లాబ్‌లు ఉన్న వాటిని తొలగించి, వ్యర్థాలు తీయడానికి వీలుగా గ్రిల్స్ ఏర్పాటు చేసుకోవాలని తెలియచేయాలన్నారు. బ్రాడీపేట 14, 19 వ అడ్డరోడ్డులో డ్రైన్లపై ఆక్రమణల వలన వర్షాలు వచ్చినప్పుడు మురుగు పొంగి తమ ఇళ్ళల్లోకి వస్తుందిని స్థానికులు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును పరిశీలించి ఆక్రమణలు తొలగించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పీకలవాగును పరిశీలించి, వాగులోకి మైనర్ డ్రైన్లు నేరుగా కలిసేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఏఈని ఆదేశించారు. అనంతరం నల్లచెరువు రిజర్వాయర్‌ని ఆకస్మిక తనిఖీ చేసిన కమిషనర్ త్రాగునీటి దుర్వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటామని, అధికారులు సమర్ధవంతంగా పర్యవేక్షణ చేయాలని హెచ్చరించారు. ట్యాంకర్ల వివరాలను రిజిస్టర్‌లో పరిశీలించి, త్రాగునీటిని ట్యాంకర్ల ద్వారా ప్రైవేట్ అవసరాలకు తరలిస్తున్నారని పలు ఫిర్యాదులు అందుతున్నాయని, అటువంటి సిబ్బందిపై చర్యలు తప్పవన్నారు. అన్ని ప్రాంతాలకూ సమానంగా త్రాగునీటి సరఫరా చేయాలన్నారు. పర్యటనలో ఈఈ సుందరరామిరెడ్డి, ఏఈలు సూరిబాబు, శ్రీకాంత్, నాగవేణి, శానిటరీ సూపర్వైజర్ సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యరంగంలో డ్రోన్ వినియోగం విజయవంతం

ప్రజాశక్తి - కొల్లిపర

వైద్య రంగంలో డ్రోన్‌ల వినియోగంపై నిర్వహించిన పైలెట్ ప్రాజెక్టు విజయవంతమైందని కొల్లిపర మండలంలోని మున్నంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీ సుధా అన్నారు మున్నంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మెడిసిన్- డ్రోన్ వినియోగం ద్వారా డెలివరీ పద్ధతిపై పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. శనివారం మున్నంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి అన్నవరపు లంక గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌కు అవసరమైన మందులు డ్రోన్ ద్వారా డెలివరీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ సుధా మాట్లాడుతూ డ్రోన్ ద్వారా మందుల పంపిణీ ఏ విధంగా ఉంటుంది అన్న అంశాన్ని ప్రయోగాత్మకంగా పరిశీలించారన్నారు. మున్నంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న అన్నవరపు లంక గ్రామంలోని వైద్యశాలకు 10 నిమిషాల్లో 10 కేజీల బరువు ఉన్న వివిధ రకాల



డ్రోన్‌లో మందులు నింపుతున్న డాక్టర్ లక్ష్మీసుధా

మందులను పంపినట్లు ఆమె తెలిపారు వరదల సమయంలో డ్రోన్ల వినియోగము ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ విజయలక్ష్మి, తహశీల్దారు సిద్ధార్థ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

స్వర్ణకార సంఘం అధ్యక్షులుగా పారేపల్లి మహేష్

ప్రజాశక్తి - మంగళగిరి :గుంటూరు జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులుగా పారేపల్లి మహేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్రఅధ్యక్షులు కర్రి వేణుమాధవ్ శనివారం ప్రకటించారు. ఈ సందర్భంగా గుంటూరు జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షుడు పారేపల్లి మహేష్ మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా గుంటూరు జిల్లా అధ్యక్షుడిగా స్వర్ణకార కార్పొరేషన్ కోసం రెండుసార్లు దీక్షలు చేసిన ఫలితంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ హామీ ఇచ్చిందని చెప్పారు. అలానే ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి సిఎంతో భేటీ అయి భవిష్యత్తు కార్యక్రమాన్ని రాష్ట్ర అధ్యక్షుడు కర్రి వేణుమాధవ్‌తో కలిసి ప్రకటిస్తామని తెలియజేశారు. రాష్ట్ర రాజధాని ప్రాంతమైన గుంటూరు జిల్లాలో ప్రాధాన్యత ఉన్న జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షుడిగా మరోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర అధ్యక్షుడు కర్రి వేణు మాధవ్‌కి రాష్ట్ర



నూతన అధ్యక్షులు పి.మహేష్‌ను అభినందిస్తున్న నాయకులు

కమిటీకి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొల్లి లక్ష్మీ గిరిధర్ రావు, రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి సహకరించి, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న స్వర్ణకార సోదరులకు పారేపల్లి మహేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గుంటూరు జిల్లాలో ఉన్న అన్ని స్వర్ణకార సంఘాలకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న స్వర్ణకారులందరికీ అన్నివేళలా అందుబాటులో ఉంటానని, వారికి ఎటువంటి సమస్య వచ్చినా తనను ఎప్పుడైనా సంప్రదించవచ్చని స్వర్ణకార సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ తెలిపారు.

కుల వివక్షపై సుప్రీం తీర్పు హర్షణీయం

ప్రజాశక్తి - మంగళగిరి

జైళ్లలో ఖైదీల పట్ల కులవివక్ష చూపడం రాజ్యాంగ విరుద్ధమని , సమాజిక నేరమని సుప్రీంకోర్టు ధర్మాసనం తేల్చిచెప్పడం హర్షనీయమని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం హర్షం వ్యక్తం చేస్తోందని,రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వివిధ రాష్ట్రాలలోని కారాగారాల్లో దారుణమైన పరిస్థితులు నెలకొన్నాయని, కులం ఆధారంగా వివక్ష చూపడం ఘోరమైన తప్పిదమని, ఖైదీలందరినీ సమానంగా చూడాలని, సుప్రీం తెలియజేసిందన్నారు. ఖైదీలను కులం ఆధారంగా విభజిస్తున్న జైలు మాన్యువల్‌లోని నిబంధనలు రాజ్యాంగ విరుద్ధమన్నారు. మూడు నెలల్లో దేశంలోని అన్ని జైళ్ళలోని మాన్యువల్ నిబంధనలను మార్చాల్సిందేనని అత్యున్నత న్యాయస్థానం తేల్చి చెప్పిందన్నారు. అణగారిన వర్గాలకు చెందిన ఖైదీల పాలిట వరమని పేర్కొన్నారు.



భద్రత, విశ్వాసం కల్పించడానికే పోలీస్ 'వారధి'

ప్రజాశక్తి - మంగళగిరి

ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను ప్రజల ఇంటి వద్దకు తీసుకెళ్లి భద్రత, విశ్వాసాన్ని నింపే ప్రయత్నంలో భాగంగా పోలీసులు జిల్లాలో 'వారధి' అనే వినూత్న కార్యక్రమాన్ని ఇటీవల ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాలలో పర్యటిస్తూ ప్రజలతో నాణ్యమైన సమయాన్ని గడుపుతున్నారు. అందులో భాగంగా జిల్లా ఎస్‌పి సతీష్‌కుమార్ ఆదేశాల మేరకు మంగళగిరి పట్టణ పరిధిలోని రత్నాల చెరువు ప్రాంతంలో శుక్రవారం రాత్రి నార్త్ సబ్‌డివిజన్ డిఎస్‌పి సిహెచ్ మురళీకృష్ణ ఆధ్వర్యంలో 'వారధి' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత సమాజంలో మన చుట్టుపక్కల జరుగుతున్న నేరాలు, తగాదాల వలన జరిగే నష్టాలు, మహిళలపై జరుగుతున్న నేరాలు, రోడ్డు ప్రమాదాల వల్ల కలిగే నష్టాలు, సైబర్ క్రైమ్ నిషేధిత ఉత్పత్తుల క్రయ,విక్రయాలు, అమ్మాయిలు మిస్సింగ్ వంటి అంశాలపై లఘుచిత్రాల రూపంలో వీడియోలను స్థానికంగా ఏర్పాటు చేసిన ప్రాజెక్టుల ద్వారా ప్రదర్శించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ వినోద్ కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో పట్టణాల్లో ఎవరైనా గంజాయి వాడుతున్నా, సరఫరా చేస్తున్నా ఖచ్చితంగా పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలని కోరారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని సూచించారు. కార్యక్రమంలో పట్టణ ఎస్ఐలు నాయక్, మహేష్‌లతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యంగా 'వేదిక'

ప్రజాశక్తి - తుళ్లూరు

సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరులో శనివారం నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'కు వినతులు వెల్లువెత్తాయి. మండలంలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు అర్జీలు చేతబట్టుకొని వచ్చారు. స్థానిక అయ్యప్ప స్వామి కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ అర్జీలను స్వీకరించారు. లంక భూములకు కౌలు చెల్లింపు, ఇళ్లస్థలాలు, ఫించన్లు మంజూరు చేయాలని కోరుతూ అర్జీలు ఎమ్మెల్యేకు అందజేశారు. తమకు రెండు నెలల పెండింగ్ జీతం చెల్లించాలని, అమరావతి సామాజిక ఫించన్ ఇప్పించాలని కోరుతూ పారిశుధ్య కార్మికులు అర్జీ ఇచ్చారు. వాటిని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరిస్తామని ఎమ్మెల్యే చెప్పారు. అర్జీల స్వీకరణలో టిడిపి నాయకులు కె.అప్పారావు, తెలుగు యువత మండల అధ్యక్షులు ఎం.నరేష్ సహకరించారు.

రేపు తెనాలి గ్రీవెన్స్‌కు జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

శాసన సభ నియోజకర్గ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న గ్రీవెన్స్ కార్యక్రమంలో భాగంగా ఈనెల 7వ తేదీన తెనాలి, కొత్తపేటలోని రామకృష్ణ కవి కళాక్షేత్రంలో ఉదయం 10 గంటలకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ గ్రీవెన్స్‌లో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ పాల్గొంటారు. కావున తెనాలి నియోజకవర్గ ప్రజలు ఈ గ్రీవెన్స్ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

చలపతి కాలేజీలో ముగిసిన దసరా సంబరాలు

ప్రజాశక్తి-గుంటూరు


బహుమతులు అందచేస్తున్న ప్రిన్సిపాల్ తదితరులు

లాంలోని చలపతి ఇంజినీరింగ్ కాలేజిలో వారం రోజులుగా నిర్వహిస్తున్న దసరా క్రీడా సంబరాలు శనివారం ముగిశాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు కోకో, షటిల్, వాలీబాల్, టెన్నికాయిట్, కబడ్డీ, త్రోబాల్, చెస్, క్యారమ్స్ పోటీలు న్విహించి, గెలుపొందిన వారికి సర్టిఫికెట్లు, బహుమతులు కళాశాల ఛైర్మన్ వై.వి.ఆంజనేయులు చేతులమీదుగా అందజేశారు. విద్యార్థులకు మానసిక వికాసం పెంపొందించటానికి ఇటువంటి క్రీడలు దోహదం చేస్తాయని కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ వై.సుజిత్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖర్, కె.వి.రామారావు, ఎ.బాలాజీ, యు.నాగగోపిరాజు, అరుణ, పాల్గొన్నారు.

శ్రీచైతన్యలో విద్యార్థినులకు క్రీడాపోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు


క్రీడాజ్యోతి అందుకుంటున్న నగర కమిషనర్

శ్రీచైతన్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యార్థినుల ఆటల పోటీలను శనివారం గుంటూరు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీచైతన్య టెక్నో స్కూల్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక సమాజంలో స్త్రీలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని కొనియాడారు.విద్యార్థినులను క్రీడల్లో ప్రోత్సహించటం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా క్రికెట్, షటిల్, వాలీబాల్, కబడ్డీ, కోకో, పరుగు పందెం, త్రోబాలో మొదలైన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీచైతన్య ఎగ్జిక్యూటివ్ ఎజిఎం ఈమని దుర్గాప్రసాద్, డీన్‌లు కిషోర్, చంద్రశేఖర్, సురేష్, సాయి ఆదిత్య స్కూల్ డైరెక్టర్లు రవింద్రబాబు, రామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

పట్టం కట్టినా పాత పాలనే!

వీక్షణం

టిడిపి కూటమికి భారీ ఆధిక్యత ఇచ్చి అధికారంలోకి తీసుకువచ్చిన ప్రజలకు ఆశించిన మేలు జరగడం లేదన్న విమర్శలు క్రమంగా బలపడుతున్నాయి. పాలనలో భారీ మార్పు ఆశించిన ప్రజలకు నిరాశ ఎదురవుతోంది. గత ప్రభుత్వ హయాంలో ప్రజా వ్యతిరేకత తీవ్ర రూపం దాల్చి ప్రజలకు మేలే జరిగే పాలన అందిస్తారన్న నమ్మకంతో టిడిపి కూటమిని ప్రజలు కనీవినీ ఎరగని ఆధిక్యతలతో పట్టం గట్టారు. ఎటువంటి మార్పులు లేకుండా యథారాజా తథా ప్రజా అన్న చందంగా పాలన సాగిపోతోంది. పలు అంశాల్లో తాము ఆశించిన మెరుగైన ఫలితాలు ఎప్పటికి వస్తాయన్నదీ ప్రశ్నార్థకంగా మారింది. గత ప్రభుత్వంలో మాదిరిగానే ఉమ్మడి గుంటూరు జిల్లాలో రేషన్ అక్రమ రవాణా యథేచ్ఛగా సాగిపోతోంది. రేషన్ వ్యవస్థలో సమూల మార్పులు తెస్తామని చెప్పిన పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సొంత జిల్లాలో కనీస మార్పులు లేవు. బియ్యం అక్రమ రవాణా ఏమాత్రం ఆగలేదు. ప్రస్తుతం వాహనదారుల నుంచి బియ్యం బదులు సొమ్ములు ఇచ్చే పద్ధతి ఇంకా కొనసాగుతోంది. రేషన్ డీలర్లు, వాహనదారులు కుమ్మక్కై బియ్యం కిలో రూ.10 నుంచి రూ.12కు కొనుగోలు చేసి వాటిని రైస్‌మిల్లులకు, ఇతర వ్యాపార సంస్థలకు యథేశ్ఛగా ఎగుమతి చేస్తున్నారు. అంతేగాక గ్రామాల్లో ప్రస్తుతం ఉన్న డీలర్లను మార్చి రాజకీయ వత్తిడితో తమ సొంత కార్యకర్తలకు అనాధికారికంగా డిపోల నిర్వహణకు పచ్చజెండా ఊపారు. వీరి నుంచి ప్రజా ప్రతినిధులకు ముడుపులు అందుతున్నాయన్న విమర్శలు ఉన్నాయి. కొన్నిఏళ్ల క్రితం మూతపడిన పేకాట క్లబ్‌లను సేవా కార్యక్రమాల ముసుగులో తిరిగి ప్రారంభించారు. యథేచ్ఛగా పేకాట జరుగుతోంది. రాష్ట్ర స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పెద్ద ఎత్తున మామూళ్ల తంతు జరుగుతోంది. అధికార పార్టీ ప్రజా ప్రతినిధి అయినా తమకు వ్యతిరేకంగా ఉన్న వారి క్లబ్‌లను మూతవేయించిన పరిస్థితులు లేకపోలేదు. నీతి నిజాయితీగా పాలన చేస్తామని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వ హయాంలో నాలుగు నెలల కాలంలో తొలి విడత జరిగిన ఉద్యోగులు, అధికారుల బదిలీల్లో పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు జరిగాయి. ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలులేకుండా బదిలీలు జరగలేదు. సిఫార్సు లేఖలు ఉన్నా కొంత మంది లక్షల్లో లంచాలు తీసుకుని బదిలీలు చేశారు. అయిన వారికి ఆకుల్లో... కానీ వారికి కంచాల్లో అన్నట్టు బదిలీలలో ఉత్తర-దక్షిణలదే కీలక భూమికగా మిగిలింది. లక్షల్లో లంచాలు ఇచ్చిన ఉద్యోగులు, అధికారులు ప్రజలను ఏవిధంగా పీడించుకు తింటారన్నదీ ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. గత ప్రభుత్వ హయాంలో మద్యం విక్రయాలు అక్రమాలు జరిగాయని, నాసిరకం మద్యం సరఫరా చేశామని చెప్పిన కూటమి నాయకులు తాజాగా విడుదల చేసిన నోటిఫికేషన్‌లో గతంలో ఉన్న దుకాణాలు, బార్లను యథాతథంగా కొనసాగించేందుకు పచ్చజెండా ఊపారు. ప్రజలకు సంక్షేమ పథకాలు ఇచ్చినా ఇవ్వకపోయినా దసరా కానుకగా నూతన మద్యం దుకాణాలను ప్రారంభించేందుకు కసరత్తు జరుగుతోంది. ముందస్తు ప్రణాళిక లేకుండా ఉచిత ఇసుక విధానం ప్రకటన వల్ల కూటమి ప్రభుత్వం అభాసుపాలైంది. 2019లో వైసిపి హయాంలో ఎదురయిన ఇబ్బందులు, అధిక ధరలు, ఇసుక కొరత యథాతథంగా కొనసాగుతోంది. పాలనపరంగా జిల్లా స్థాయిలో తీసుకోవాల్సిన నిర్ణయాలపై ఇంత వరకు రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు జిల్లాకు వచ్చి సమీక్షలు చేసిన పరిస్థితి లేదు.గత ప్రభుత్వంలోనూ ఇదే పరిస్థితి కొనసాగింది. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సామాజిక పించన్ల పెంపు, అన్నక్యాంటిన్ల పున: ప్రారంభం, చెత్తపన్ను ల్యాండ్ టైట్లింగ్ యాక్టు రద్దు, నైపుణ్య గణన,రాజధాని నిర్మాణానికి ప్రయత్నాలు తదితర నిర్ణయాలతో ఉన్నత వర్గాల్లో సానుకూల ధోరణి వ్యక్తం అవుతోంది. కానీ ప్రభుత్వంపై ఆశలు పెట్టుకున్న పేద, మధ్య తరగతి వర్గాలకు ఇచ్చిన హామీలు, సంక్షేమ పథకాల అమలుపై జరుగుతున్న జాప్యం వల్ల కూటమి పాలనపై పెదవిరుపులే కన్పిస్తున్నాయి. కొత్తగా అర్హులైన వృద్ధులు, వితంతవులు, వికలాంగులకు పింఛన్లు, కొత్త రేషన్ కార్డుల కోసం వేలాది మంది ఎదురుచూస్తున్నారు.

(ఎ.వి.డి.శర్మ)

ఉత్సాహంగా యుటిఎఫ్ క్రీడోత్సవాలు

నేటితో ముగింపు


రన్నింగ్



షాట్‌పుట్


వాలీబాల్

షటిల్

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరులో నిర్వహిస్తున్న యుటిఎఫ్ రాష్ట్ర క్రీడోత్సవాలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. ఆటల పోటీలతోపాటు, పాటలు, ఉపాధ్యాయులు అభ్యుదయ, ఉద్యమ గేయాలు అలపించి ఉపాధ్యాయుల్ని ఉత్సాహపరిచారు. రెండో రోజైన శనివారం పోలీసు పెరెడ్ గ్రౌండ్, పిచ్చుకల గుంట, కిట్స్ ఇంజినీరింగ్ కాలేజి గ్రౌండ్స్‌లో క్రికెట్ పోటీలు జరిగాయి. జావెలిన్ త్రో, షటిల్ డబుల్స్, మెన్స్ షాట్‌పుట్, వాకింగ్, రన్నింగ్, మహిళల టెన్నికాయిడ్, వాలీబాల్, స్లో సైక్లింగ్ ఈవెంట్స్ నిర్వహించారు. ఈవెంట్ల వారీగా విజేతలకు ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.వెంకటేశ్వర్లు, కెఎస్ఎస్ ప్రసాద్ ప్రశంసాపత్రాలు, మెడల్స్ అందచేశారు. పోటీలు ఆదివారమూ కొనసాగుతాయని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలు చెప్పటమే కాకుండా, నైతికత విలువలు పెంపొందించటానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరావు, సహాధ్యక్షులు కె.సురేష్ కుమార్, ఎఎన్.కుసుమకుమారి, రాష్ట్ర కార్యదర్శి ఎస్‌పి.మనోహర్‌కుమార్, వి.లక్ష్మి, బి.లక్ష్మీరాజా, జీవీ రమణ, కోటేశ్వరప్ప, ప్రచురణల కమిటీ ఛైర్మన్ ఎం.హనుమంత రావు, జిల్లా అధ్యక్ష ప్రధాన, కార్యదర్శులు బి.ఆదిలక్ష్మి, ఎం.కళాధర్ పాల్గొన్నారు.


బహుమతుల ప్రదానోత్సవం


గేయాలాపన


షటిల్


చెస్